aruhi
aruhi group
MAHAA PRABHA NEWS
Delivering truth with integrity – the voice of the people."
Email : info@mahaaprabha.com
www.mahaaprabha.com - 9160600610




నమస్తే
# మహాప్రభ
ప్రజల కోసం.., ప్రజలతో...మహాప్రభ
శుక్రవారం
01-05-2026 సంపుటి : 01 సంచిక : 40 పేజీలు : 08 వెల : ₹ 5/-
తెలుగు దినపత్రిక

BESQATI
besqati.com
Contact : info@besqati.com

Published From RANGAREDDY,TELANGANA.తెలంగాణ mahaaprabha.com NAMASTEY MAHAAPRABHA RNI NO : TGTEL/26/A0738 info@mahaaprabha.com

# ఇరాన్ చేతిలో నయా వెపన్

## అమెరికాకు గుండెపోటు ఖాయం

- యుద్ధరంగ వ్యూహంపై స్పష్టత
- వణుకుపుట్టించే ఆయుధం ఉందన్న నేవీ కమాండర్
- అబ్రహం లింకన్ పనికిరాకుండా చేశామని వెల్లడి
- అమెరికా గుండెల్లో వణుకు పుట్టిస్తామన్న షహ్రామ్ ఇరానీ

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 30( మహాప్రభ)**

పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్నాయి. శాంతి చర్చలు విఫలమవుతున్న తరుణంలో అమెరికాకు ఇరాన్ నౌకాదళ కమాండర్, రియర్ అడ్మిరల్ షహ్రామ్ ఇరానీ సరికొత్త హెచ్చరిక జారీ చేశారు. శత్రువు వెన్నులో వణుకు పుట్టించే ఒక ఆయుధాన్ని టెహ్రాన్ త్వరలో మోహరిస్తుందని, వారికి (అమెరికా) గుండెపోటు రావాలని ఆశిస్తున్నానని ఆయన తెలిపారు. ఆ ఆయుధం వివరాలను వెల్లడించనప్పటికీ, అది యుద్ధభూమిలో పరిస్థితిని ఏకపక్షంగా మార్చివేస్తుందని పేర్కొన్నారు.

-మిగతా 3 లో





# కవిత పార్టీ పేరు తెలంగాణ రక్షణ సేన

- ఆమోదించిన కేంద్ర ఎన్నికల సంఘం
- టిఆర్ఎస్ రాసిపెట్టి ఉందంటూ కవిత పోస్ట్

**హైదరాబాద్, ఏప్రిల్ 30( మహాప్రభ)**

'తెలంగాణ రక్షణ సేన' పేరును కేంద్ర ఎన్నికల సంఘం ఆమోదించింది. ఆమె పెట్టుకున్న పేర్ల ఆధారంగా ఈ పేరును ఖరారు చేసింది. దీనిపై కవిత హర్షం వ్యక్తం చేశారు. 'ఈసీ నిబంధనలకు అనుగుణంగా జనవరిలో మొత్తం ఐదు పేర్లతో దరఖాస్తు చేసుకున్నాం. మూడో ప్రాధాన్యంగా ఇచ్చిన పేరును ఈసీ ఆమోదించింది. టీఆర్ఎస్.. నాకు రాసిపెట్టి ఉందేమో! రెండు దశాబ్దాలుగా తెలంగాణ సాంస్కృతిక పరిరక్షణ,

-మిగతా 3 లో

## బెంగాల్ ఎగ్జిట్ పోల్స్ వెల్లడించం..

యాక్సిస్ మై ఇండియా



3 లో

## వస్తువుల నాణ్యత విషయంలో

# రాజీపడొద్దు

### జవాబుదారీతనం పెంచేందుకే సెంట్రలైజ్డ్ ప్రొక్యూర్‌మెంట్ విధానం


- విద్యార్థులకు సకాలంలో పాఠ్య సామగ్రి అందాలి
- ప్రతి విద్యార్థి నుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకోవాలి
- సంక్షేమ శాఖలపై సమీక్షలో ముఖ్యమంత్రి
- కార్మికవర్గ స్ఫూర్తితో ముందుకెళ్తున్నాం
- మేడే శుభాకాంక్షలు తెలిపిన సీఎం రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్ ఏప్రిల్ 30( మహాప్రభ)**

విద్యార్థులకు పాఠ్య సామగ్రి సరఫరా విషయంలో సెంట్రలైజ్డ్ ప్రొక్యూర్‌మెంట్ విధానం ద్వారా జవాబుదారీతనం పెరుగుతుందని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి అన్నారు. విద్యార్థులకు అవసరమైన సామగ్రిని సకాలంలో అందేలా చూడాలని ఆదేశించారు. దుస్తులు, నోటు పుస్తకాలు, ఇతర సామగ్రి సకాలంలో అందితే విద్యార్థులు చదువుపై పూర్తి స్థాయిలో శ్రద్ధ చూపుతారని తెలిపారు. విద్యాశాఖతో పాటు బీసీ, మైనారిటీ, గిరిజన సంక్షేమ శాఖలు, ఎస్సీ డెవలప్‌మెంట్ శాఖల పరిధిలోని విద్యా సంస్థల్లోగల విద్యార్థులకు అందజేసే సామగ్రి సెంట్రలైజ్డ్ ప్రొక్యూర్‌మెంట్‌పై ముఖ్యమంత్రి

-మిగతా 3 లో





## నేనసలే మంచి

# వాడిని కాను

- ఇరాను అణు ఒప్పిందానికి రావాల్సిందే
- అప్పటి వరకు శాంతి ఒప్పందం కుదరదు
- మరోమారు హెచ్చరించిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్

**వాషింగ్టన్,ఏప్రిల్ 30( మహాప్రభ)**

దాదాపు రెండు నెలలుగా కొనసాగుతున్న ఘర్షణను ముగించాలనే ఇరాన్ ప్రతిపాదనను అంగీకరించాలంటే తమ షరతులకు ఒప్పుకోవాల్సిందేనని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి స్పష్టం చేశారు. ఇరాన్ తన అణు కార్యక్రమాన్ని వదులుకునే వరకు ఆ దేశంతో శాంతి ఒప్పందం కుదరదని ఆయన తెలిపారు. అప్పటివరకు ఇరాన్‌పై అమెరికా నౌకా దిగ్బంధనం కొనసాగు తుందని హెచ్చరించారు బుధవారం ఓ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్.. ఇరాన్ యుద్ధం గురించి మాట్లాడారు. 'బాంబు దాడి కంటే దిగ్బంధనమే ఎక్కువ ప్రభావవంతంగా ఉంది. వారు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. వారి పరిస్థితి మరింత దారుణంగా ఉండబోతోంది.

-మిగతా 3 లో



## బెంగాల్లో విజయం ముమ్మాటికీ

# టిఎంసిదే

- కేంద్రం అధికార దుర్వినియోగం చేసినా ప్రజలు మావెంటే
- వీడియో సందేశం విడుదల చేసిన మమతా బెనర్జీ

**కోల్‌కతా ఏప్రిల్ 30( మహాప్రభ)**

పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో తృణమూల్ కాంగ్రెస్ ఘన విజయం సాధిస్తుందని ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ధీమా వ్యక్తం చేశారు. ఈ ఎన్నికల్లో 226 కంటే ఎక్కువ సీట్లను టీఎంసీ గెలుస్తుందని స్పష్టం చేశారు. 'మా-మాటి-మానుష్' స్ఫూర్తితో టీఎంసీ ప్రభుత్వాన్ని తిరిగి తీసుకురావడానికి పశ్చిమ బెంగాల్ ప్రజలు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా మమతా బెనర్జీ ఓ వీడియో సందేశం పోస్టు చేశారు.ఎన్నికల ఫలితం ఇప్పటికే తమ పార్టీకి అనుకూలంగా ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం తన పూర్తి యంత్రాంగాన్ని రంగంలోకి దించినా..

-మిగతా 3 లో

# తెలుగు రాష్ట్రాలకు చల్లటి కబురు

- తమిళనాడు మీదుగా మన్నార్ గల్ఫ్ వరకు ద్రోణి
- తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం

**హైదరాబాద్ /అమరావతి, ఏప్రిల్ 30( మహాప్రభ)**

తెలుగు రాష్ట్రాల్లో ఎండలు దంచికొడుతున్న నేపథ్యంలో వాతావరణ శాఖ ఉపశమనం కలిగించే వార్త చెప్పింది. ద్రోణి ప్రభావంతో అటు ఆంధ్రప్రదేశ్, ఇటు తెలంగాణలోని పలు ప్రాంతాల్లో వచ్చే మూడు రోజులు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే

-మిగతా 3 లో



# డాలర్ దెబ్బకు రూపాయి ధమాల్

రూ.95.34 రికార్డు క్షీణత..వడ్డీ రేట్లు పెరగొచ్చు..

3 లో





# ఆపరేషన్ దేవ్.. ఫెర్టిలిటీ.. హైటెన్షన్!

## తెలంగాణలో గుజరాత్ పోలీసుల సోదాలు

- చిన్నారుల విక్రయాలపై ఆరా
- శిశు విక్రయాల గుట్టు రట్టు
- అక్రమ రవాణా కేసులో పలువురి అరెస్టు
- మురుగన్ గ్యాంగ్‌ను అరెస్టు చేసిన పోలీసులు
- ఆ ముఠా సమాచారంతో పెద్ద ఎత్తున సోదాలు
- దేశ వ్యాప్తంగా నవజాత శిశువుల అక్రమ దందా
- మురుగన్ భార్య కృష్ణవేణి ఆధ్వర్యంలో మరో గ్యాంగ్
- విచారణ స్పీడప్ చేసిన గుజరాత్ పోలీసులు


**హైదరాబాద్, ఏప్రిల్ 30( మహాప్రభ)**

'ఆపరేషన్ దేవ్'లో భాగంగా తెలంగాణలో గుజరాత్ పోలీసులు వరుస సోదాలు నిర్వహిస్తుండటం సంచలనం సృష్టిస్తోంది. తాజాగా తెలంగాణ కేంద్రంగా సాగుతున్న భారీ శిశు విక్రయాల ముఠాను గుజరాత్ పోలీసులు రట్టు చేశారు. చిన్నారుల అక్రమ రవాణా చేస్తున్న ఫెర్టిలిటీ సెంటర్లపై గుజరాత్ పోలీసులు తనిఖీలు నిర్వహించారు. చిన్నారుల అక్రమ రవాణా కేసులో అరెస్ట్ అయిన మురుగన్ గ్యాంగ్ ఇచ్చిన సమాచారం మేరకు పోలీసులు సోదాలు చేపట్టారు. చిన్నారుల అక్రమ రవాణా కేసులో మురుగన్ గ్యాంగ్‌ను గుజరాత్ పోలీసులు అరెస్ట్ చేశారు.

**కృష్ణవేణి ఆధ్వర్యంలో మరో ముఠా..**

ఈ ముఠా దేశవ్యాప్తంగా నవజాత శిశువులను, చిన్న పిల్లలను అపహరించి అక్రమంగా విక్రయించినట్టు పోలీసు వర్గాలు తెలిపాయి. మురుగన్ గ్యాంగ్ ఒక్క ఏడాదిలోనే 25 మంది చిన్నారుల విక్రయించినట్లు దర్యాప్తులో తేలింది. అలాగే మురుగన్ భార్య కృష్ణవేణి మరో

-మిగతా 3 లో



## కేంద్రం తీరుపై..

# సుప్రీం ఆగ్రహం!

### ప్రభుత్వ వైఖరిని తప్పుబడుతూ తీవ్ర వ్యాఖ్యలు

- గర్భ విచ్ఛిత్తి కోసం కేంద్రం పిటిషన్
- ఆగ్రహం వ్యక్తంచేసిన ధర్మాసనం
- బాధితురాలు పడిన వేదన ఏదీ భర్తీ చేయలేదంటూ వ్యాఖ్య
- బిడ్డను కనాలా, వద్దా అనేది ఆ మైనర్దే నిర్ణయం
- బాధితురాలు ఎప్పుడైనా అబార్షన్ చేసుకునేలా చట్టం తీసుకురావాలని సూచన

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 30( మహాప్రభ)**

అత్యాచారానికి గురైన 14 ఏళ్ల బాలిక 31 వారాల గర్భాన్ని తొలగించాలంటూ గతంలో ఇచ్చిన తీర్పును వ్యతిరేకిస్తూ కేంద్ర ప్రభుత్వం దాఖలు చేసిన క్యురేటివ్ పిటిషన్‌పై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ విషయంలో ప్రభుత్వ వైఖరిని తప్పుబడుతూ తీవ్ర వ్యాఖ్యలు చేసింది. గురువారం ఈ పిటిషన్‌పై విచారణ సందర్భంగా భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, కేంద్రం తరపున వాదనలు వినిపించిన అదనపు సొలిసిటర్ జనరల్ ఐశ్వర్య భాటిపై నిప్పులు చెరిగారు. "అత్యాచారం తర్వాత ఆమె (బాధితురాలు) పడిన వేదనను ఏదీ భర్తీ చేయలేదు.

-మిగతా 3 లో

## జర్నలిస్ట్ లకు అక్రిడిటేషన్

# కార్డులు

### పంపిణీని లాంఛనంగా ప్రారంభించిన మంత్రి పొంగులేటి

- 15 రోజుల్లో అర్హులైన వారందరికీ కార్డులు ఇస్తామని హామీ
- నేటి నుంచి అన్ని జిల్లాల్లో కార్డుల పంపిణీ
- జిల్లా కలెక్టర్ లకు ప్రభుత్వం ఆదేశాలు

**హైదరాబాద్, ఏప్రిల్ 30( మహాప్రభ)**

జర్నలిస్టులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న కొత్త అక్రిడిటేషన్ కార్డుల పంపిణీ మొదలైంది. హైదరాబాద్ హిమాయత్ నగర్ ని స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ కార్యాలయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన మంత్రి అర్హులైన వారందరికీ అక్రిడిటేషన్ కార్డులు ఇస్తామని, ఇందులో ప్రభుత్వానికి రెండో ఆలోచన లేదని చెప్పారు. అక్రిడిటేషన్ కార్డులు జారీ అయ్యాక ఎవరైనా సంస్థ మారితే ఆ సమాచారం అధికారులకు తెలియజేస్తే అలాంటి వారి అక్రిడిటేషన్ కార్డులు తొలగిస్తామన్నారు.

-మిగతా 3 లో



## ఎగ్జిట్‌పోల్స్ బూటకం..
# సర్వే సంస్థలను డబ్బుతో కొనేశారు




**న్యూఢిల్లీ ఏప్రిల్ 30( మహాప్రభ)**
పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై పలు సర్వే సంస్థలు వెల్లడించిన ఎగ్జిట్ పోల్స్ అంచనాలను ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తోసిపుచ్చారు. ఆ ఎగ్జిట్‌పోల్స్ పూర్తిగా బూటకమని, కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ.. సర్వే సంస్థలకు డబ్బులు ఇచ్చి తమకు అనుకూలంగా అంచనాలను రాయించుకుందని ఆమె ఆరోపించారు. తమ పార్టీ కార్యకర్తలను నిరుత్సాహపరిచేందుకే వారు ఇలాంటి ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో తృణమూల్ కాంగ్రెస్ పార్టీదే విజయమని మమతాబెనర్జి ధీమా వ్యక్తంచేశారు. మెజార్టీ ఫిగర్ దాటి 226 సీట్లలో టీఎంసీ విజయం సాధిస్తుందని చెప్పారు. ఈ మేరకు పార్టీ కార్యకర్తలు, మద్దతుదారులను ఉద్దేశించి ఆమె వీడియో సందేశం విడుదల చేశారు. కౌంటింగ్ రోజున అందరూ చాలా అప్రమత్తంగా ఉండాలని వారికి మమత సూచించారు. మే 4న నిర్వహించే ఓట్ల లెక్కింపులో అవకతవకలు జరిగే అవకాశముందని ఆందోళన వ్యక్తంచేశారు. ఈ నేపథ్యంలో తన సొంత నియోజకవర్గమైన భవానీపుర్‌లో తాను కాపలా కాస్తానని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా టీఎంసీ కార్యకర్తలు, క్షేత్రస్థాయి నాయకులు అన్ని లెక్కింపు కేంద్రాల్లో 24 గంటలపాటు నిఘా పెట్టాలని మమతాబెనర్జి సూచించారు. లెక్కింపు జరిగే సమయంలో కూడా పూర్తిగా అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. కౌంటింగ్ సందర్భంగా అక్రమాలు జరిగే అవకాశం ఉందని హెచ్చరించారు

## మా కొత్త ఆయుధంతో అమెరికాకు గుండెపోటు రావొద్దని కోరుకుంటున్నాం




**హైదరాబాద్ ఏప్రిల్ 30( మహాప్రభ)**
పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్నాయి. శాంతి చర్చలు విఫలమవుతున్న తరుణంలో అమెరికాకు ఇరాన్ నౌకాదళ కమాండర్, రియర్ అడ్మిరల్ షహ్రామ్ ఇరానీ సరి కొత్త హెచ్చరిక జారీ చేశారు. శత్రువు వెన్నులో వణుకుపుట్టించే ఒక ఆయుధాన్ని టెహ్రాన్ త్వరలో మోహరిస్తుందని, వారికి(అమెరికా)గుండెపోటు రాదని ఆశిస్తున్నానని ఆయన తెలిపారు. ఆయన ఆ ఆయుధం వివరాలను వెల్లడించనప్పటికీ, అది యుద్ధభూమిలో పరిస్థితిని ఏకపక్షంగా మార్చివేస్తుందని పేర్కొన్నారు. యుద్ధం మొదలైనప్పటి నుంచి ఇరాన్ అనేక ప్రతీకార చర్యలు చేపట్టిందని, వాటిలో అమెరికా విమానవాహక నౌక అబ్రహం లింకన్‌ను లక్ష్యంగా చేసుకుని జరిపిన పలు క్షిపణి దాడులు కూడా ఉన్నాయని హ్రామ్ ఇరానీ తెలిపారు. ఈ దాడులు అమెరికా వైమానిక కార్యకలాపాలకు తాత్కాలికంగా అంతరాయం కలిగించాయని వివరించారు. పశ్చిమాసియా అంతటా అమెరికా, ఇజ్రాయెల్ లక్ష్యాలపై ఇరాన్ బలగాలు 100కు పైగా విడత దాడులు చేసినట్లు గుర్తు చేశారు. మా కొత్త ఆయుధం అమెరికా గెండెల్లో రైళ్లు పరిగెత్తించడం ఖాయమన్నారు.

## వచ్చే వారంలో వియత్నాం అధ్యక్షుడు భారత్ పర్యటన



**న్యూఢిల్లీ ఏప్రిల్ 30( మహాప్రభ)**
వియత్నాం అధ్యక్షుడు టో లామ్ వచ్చే వారంలో మే 5 నుంచి 7 వరకు మూడు రోజుల పర్యటన నిమిత్తం భారత్‌కు చేరుకోనున్నారు. ఈయన పర్యటన సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ, వియత్నాం అధ్యక్షుడు టో లామ్ రక్షణ, వాణిజ్యం, కీలక సాంకేతిక రంగాలలో ఇరు దేశాల ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేసుకునే విధంగా చర్చించుకునే అవకాశం ఉంది. కాగా, ఈ పర్యటనలో భాగంగా మే 6న రాష్ట్రపతి భవన్‌ను టోలామ్ సందర్శించనున్నారని భారత విదేశాంగ వ్యవహారాల మంత్రిత్వశాఖ తెలిపింది. అలాగే బీహార్‌లోని బోధ్ గయ, ముంబయిని సందర్శించనున్నారని విదేశాంగ వ్యవహారాల మంత్రిత్వశాఖ వెల్లడించింది.

## బెంగళూరులో భారీ వర్షం..ఏడుగురి మృతి



**న్యూఢిల్లీ ఏప్రిల్ 30( మహాప్రభ)**
కర్నాటక రాజధాని బెంగళూరులో భారీ వర్షం, వడగళ్ల వాన బీభత్సం సృష్టించింది. గత కొన్ని రోజులుగా తీవ్రమైన ఎండలతో అల్లాడిపోయిన నగరవాసులకు ఈ వర్షం కొంత ఉపశమనం కలిగించినప్పటికీ, పలు చోట్ల విషాదకర ఘటనలు చోటుచేసుకున్నాయి. భారీ వర్షం కారణంగా నగరంలోని బోరింగ్ అండ్ లేడీ కర్జాన్ హాస్పిటల్ ఆవరణలో ఉన్న పాత కాంపౌండ్ వాల్ కూలిపోవడంతో, దాని కింద ఆశ్రయం పొందుతున్న ఏడుగురు వ్యక్తులు మృతి చెందారు

# పీఎన్‌జీ ఉంటే ఎల్పీజీని వదులుకోవాల్సిందే..

### రెండు గ్యాస్ కనెక్షన్‌లు ఉన్న కుటుంబాలను గుర్తించే పనిలో సర్కారు..!



**న్యూఢిల్లీ ఏప్రిల్ 30( మహాప్రభ)**
పైప్డ్ న్యాచురల్ గ్యాస్ కనెక్షన్ తీసుకున్న తర్వాత కూడా చాలా మంది లిక్విడ్ పెట్రోలియం గ్యాస్ ను వినియోగిస్తున్నారు. ఇలా రెండు గ్యాస్ కనెక్షన్‌లు కలిగి ఉండటంపై కేంద్ర ప్రభుత్వం గత నెలలో నిషేధం విధించింది. ఈ మేరకు మార్చి నెలలో ఉత్తర్వులు జారీచేసింది. ఆ ఉత్తర్వుల ప్రకారం పీఎన్‌జీ గ్యాస్ కనెక్షన్ తీసుకున్న వారు ఆ వెంటనే స్వచ్ఛంగా ఎల్పీజీ గ్యాస్ కనెక్షన్‌లు వదులుకోవాలి. కానీ చాలా మంది అలా చేయడం లేదు. రెండు కనెక్షన్‌లను కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర సర్కారు దుర్వినియోగాన్ని అరికట్టడానికి, సబ్సిడీలను సమర్థంగా అందించడానికి రెండు రకాల గ్యాస్ కనెక్షన్‌లు ఉన్న కుటుంబాలను గుర్తించే పనిలో పడింది. రెండు రకాల గ్యాస్ కనెక్షన్‌లు ఉన్నవారిని గుర్తించి వారికి ఎల్పీజీ గ్యాస్ కనెక్షన్‌లను కట్ చేయనుంది. పశ్చిమాసియాలో యుద్ధం నేపథ్యంలో ప్రపంచ ఇంధన సరఫరాలో తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. ఈ నేపథ్యంలో వంటగ్యాస్ సరఫరాపై ఒత్తిడిని తగ్గించేందుకు.. PNG విస్తరణను వేగవంతం చేసేందుకు కేంద్రం రెండు రకాల గ్యాస్ కనెక్షన్‌లు ఉన్నవాళ్లను గుర్తిస్తోంది. ప్రభుత్వం ఇచ్చిన కొత్త ఉత్తర్వుల ప్రకారం.. అప్పటికే PNG కనెక్షన్ తీసుకున్నవారు ఎల్పీజీ కనెక్షన్‌ను వదులుకోవాలి. గ్యాస్ డిస్ట్రిబ్యూటర్‌లు, గ్యాస్ కంపెనీలు కూడా అప్పటికే పీఎన్‌జీ కనెక్షన్ ఉన్న వినియోగదారులకు కొత్తగా ఎల్పీజీ కనెక్షన్ ఇవ్వకూడదు. పాత ఎల్పీజీ కనెక్షన్ వదులుకోకుండా ఉంచుకున్నా కొత్తగా గ్యాస్‌ను ఫిల్ చేయకూడదు.


# అవసరమైతే సుదీర్ఘ యుద్ధానికి సిద్ధంగా ఉన్నాం



**న్యూఢిల్లీ ఏప్రిల్ 30( మహాప్రభ)**
పహల్గామ్ ఉగ్రదాడి కి ప్రతీకారంగా చేపట్టిన ఆపరేషన్ సింధూర్ ను భారత్ తన సొంత నిర్ణయం మేరకే నిలిపివేసిందని కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. అవసరమైతే సుదీర్ఘ యుద్ధానికి సిద్ధంగా ఉన్నామని, ఏఎన్ఐ నిర్వహించిన నేషనల్ సెక్యూరిటీ సమ్మిట్ 2.02.0) లో మాట్లాడుతూ కేంద్ర మంత్రి ఈ వ్యాఖ్యలు చేశారు. సామర్థ్యం లేక ఆపరేషన్ సింధూర్ ను ఆపేయలేదని, అది ఒక వ్యూహాత్మకమైన నిర్ణయమని రాజ్‌నాథ్ పేర్కొన్నారు. ఈ ఆపరేషన్ మన సాయుధ దళాల సమైక్యతకు కూడా ఒక ఉదాహరణ అని, ఇందులో మన త్రివిధ దళాలు సమన్వయంతో ముందుకు వెళ్లాయని రాజ్‌నాథ్ సింగ్ చెప్పారు. సొంత నిబంధనల ప్రకారమే ఆపరేషన్‌ను ప్రారంభించి సరైన సమయంలోనే దాన్ని ముగించామని, అది స్వచ్ఛందంగా తీసుకున్న నిర్ణయమని అన్నారు. అవసరమైతే సుదీర్ఘ యుద్ధానికి పూర్తి సిద్ధంగా ఉన్నామని చెప్పారు. ఉగ్రవాదం మానవత్వానికి మాయని మచ్చ అని చెప్పారు. దీనిపై పోరాటం కేవలం భద్రతకు సంబంధించిన విషయమే కాదని, మానవత్వపు మౌలిక విలువలను పరిరక్షించేందుకని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా పాకిస్థాన్‌పై రాజ్‌నాథ్ సింగ్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఆ దేశాన్ని అంతర్జాతీయ ఉగ్రవాదానికి కేంద్రంగా అభివర్ణించారు. ఉగ్రవాదం కేవలం దేశ వ్యతిరేక చర్య మాత్రమే కాదని, దానికి బహుముఖ కోణాలు ఉన్నాయని అన్నారు. దాన్ని కూకటివేళ్లతో సహా పెకిలించేయాలని ఆయన పిలుపునిచ్చారు. పాక్ నిరంతరం ఉగ్రవాదానికి మద్దతు ఇస్తోందని మండిపడ్డారు. భారత్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీకి కేంద్రమైతే.. పాకిస్థాన్ ఇంటర్నేషనల్ టెర్రరిజానికి కేంద్ర బిందువుగా మారిందంటూ ఎద్దేవా చేశారు.

# అమెరికాకు పాకిస్తాన్ వెన్నుపోటు..

### మధ్యవర్తిగా ఉంటూనే ఇరాన్‌కు సాయం..?



**న్యూఢిల్లీ ఏప్రిల్ 30( మహాప్రభ)**
అమెరికా--ఇరాన్ మధ్య చర్చలకు మధ్యవర్తిత్వం వహిస్తున్న పాకిస్తాన్.. అమెరికాకు వెన్నుపోటు పొడుస్తుందా..? తాజా పరిణామాలు చూస్తుంటే ఔననే అనిపిస్తోందని అమెరికా నిపుణులు అంటున్నారు. ఇరాన్ రవాణాకు అనుకూలంగా ఆరు మార్గాల్ని పాక్ ప్రతిపదించినట్లు సమాచారం. ఒకపక్క హార్ముజ్ జలసంధిని దిగ్బంధించడం ద్వారా ఇరాన్‌పై ఒత్తిడి తేవాలని అమెరికా భావిస్తుంటే.. పాకిస్తాన్ మాత్రం ఇరాన్‌కు సాయం అందిస్తోందని అమెరికాకు చెందిన రక్షణ శాఖ నిపుణుడు డెరెక్ జె గ్రాస్‌మాన్ తెలిపారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా సంచలన విషయాలు వెల్లడించారు. డెరెక్ తెలిపిన వివరాల ప్రకారం.. హార్ముజ్ జలసంధిని అమెరికా దిగ్బంధించిన సంగతి తెలిసిందే. ఇప్పుడు ఇరాన్ పోర్టుల్ని కూడా అమెరికా దిగ్బంధంలోకి తీసుకుంటోంది. దీని ద్వారా ఇరాన్ వాణిజ్యాన్ని అడ్డుకుని, ఆర్థికంగా దెబ్బతీయాలనేది అమెరికా ప్లాన్. ఇలా చేస్తే, ఇరాన్ దిగొచ్చి తమతో అణు ఒప్పందం చేసుకుంటుందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇరాన్ నుంచి ఇతర దేశాలకు వాణిజ్యం చాలా వరకు ఆగిపోయింది. కానీ, ఈ విషయంలో ఇరాన్‌కు పాకిస్తాన్ సాయం చేస్తోంది. ఇరాన్ వాణిజ్యం చేసుకునేలా తమ దేశం నుంచి ఆరు ప్రత్యేక భూ మార్గాల్ని పాకిస్తాన్ ప్రతిపాదించింది. హార్ముజ్ జలసంధితో సంబంధం లేకుండా, అమెరికా దళాలకు దొరక్కుండా ఈ రూట్లో ఇరాన్ వాణిజ్యం చేయొచ్చు. ఈ మార్గాల ద్వారా రష్యా, చైనా సహా ఇతర దేశాలకు ఇరాన్ చమురు, ఇతర ఉత్పత్తులు ఎగుమతి, దిగుమతులు చేసేందుకు పాకిస్తాన్ సహకరిస్తోంది. ఇప్పటికే మూడు వేల వరకు ట్రక్కులు ఈ రూట్లలో సరుకు రవాణా చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు సమాచారం. అంటే, ఈ మార్గాల్లో ఇరాన్ వాణిజ్యం మొదలుపెడితే ఆ దేశానికి ఆర్థికంగా పెద్దగా నష్టం ఉండదు. ఇరాన్‌ను ఆర్థికంగా దెబ్బతీయాలనే అమెరికా లక్ష్యం నెరవేరదు. ఇది అమెరికాకు ఒక రకంగా పాకిస్తాన్ వెన్నుపోటు పొడవడమే. ఇరాన్--అమెరికా చర్చల అంశంలో మధ్యవర్తిత్వం వహించే సత్తా పాకిస్తాన్‌కు లేదనేది చాలా మంది ఎప్పటినుంచో అభిప్రాయపడుతున్నారు. అటు ఇరాన్, ఇటు ఇజ్రాయెల్ కూడా ఈ విషయంలో పాకిస్తాన్‌పై అనుమానంగానే ఉన్నాయి. పాకిస్తాన్.. ఇరాన్‌కు అనుకూలంగా ఉంటుందని ఇజ్రాయెల్ ఆరోపించింది. తమతో స్నేహంగా ఉంటూనే అమెరికా కోసం పని చేస్తోందని ఇరాన్ ఆరోపించింది. ఈ ఆరోపణలు నిజమని తాజాగా పాకిస్తాన్ తీసుకున్న నిర్ణయంతో రుజువయ్యింది.

## కైలాశ్ మానస సరోవర్ యాత్ర రిజిస్ట్రేషన్లు షురూ


### ఈసారి ఓం పర్వత్‌ను దర్శించే అవకాశం



**పితోర్‌ఘర్ న్యూఢిల్లీ ఏప్రిల్ 30( మహాప్రభ)**
కైలాశ్ మానస సరోవర్ యాత్ర రిజిస్ట్రేషన్లు గురువారం ప్రారంభమయ్యాయి. ఉత్తరాఖండ్ లిపులేఖ్‌పాస్, సిక్కింలోని నాథులా పాస్ గుండా యాత్ర సా గుతుంది. ఒక్కో మార్గంలో 10 బృందాల చొప్పున.. ఒక్కొక్క బృందంలో 50 మంది యాత్రికులను అనుమతిస్తారు. యాత్ర చేయాలనుకొనేవారు విదేశాంగ శాఖ వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.

## కేరళలో భారీ వర్షాలు

### -ఐఎండి ఎల్లో అలర్ట్



**తిరువనంతపురం న్యూఢిల్లీ ఏప్రిల్ 30( మహాప్రభ)**
కేరళలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. రాబోయే 24 గంటల్లో దక్షిణ, మధ్య కేరళలోని కొన్ని ప్రాంతాలలో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. దీంతో గురువారం గురువారం భారత వాతావరణ శాఖ (ఐఎండి) ఎల్లో అలర్ట్ జారీ చేసింది. రాబోయే 24 గంటల్లో తిరువనంతపురం, కొల్లాం, పతనంతిట్ట, అలప్పుజ, కొట్టాయం, ఇడుక్కి, ఎర్నాకులం జిల్లాల్లో 64.5 మి.మీ నుంచి 115.5 మి.మీ వరకు వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండి హెచ్చరిక జారీ చేసింది. గురువారం ఐఎమ్‌డి జారీ చేసిన వాతావరణ బులెటిన్ ప్రకారం.. సగటు సముద్ర మట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తులో దక్షిణ అంతర్గత కర్ణాటక నుండి తమిళనాడు మీదుగా మన్నార్ గల్ఫ్ వరకు అల్పపీడన ద్రోణి విస్తరించి ఉంది. దీంతో వేసవిలో కూడా వర్షాలు పడనున్నాయి. రాబోయే 24 గంటలు ఈ ద్రోణి వల్ల కేరళలో భారీ వర్షాలు కురిసే అవకాశ ఉందని ఐఎండి వెల్లడించింది.

# ఇరాన్ చేతిలో నయా వెపన్

మొదటి తరువాయి

యుద్ధం మొదలైనప్పటి నుంచి ఇరాన్ అనేక ప్రతీకార చర్యలు చేపట్టిందని, వాటిలో అమెరికా విమానవాహక నౌక అబ్రహం లింకన్‌ను లక్ష్యంగా చేసుకుని జరిపిన పలు క్షిపణి దాడులు కూడా ఉన్నాయని షహ్రమ్ ఇరానీ తెలిపారు. ఈ దాడులు అమెరికా వైమానిక కార్యకలాపాలకు తాత్కాలికంగా అంతరాయం కలిగించాయని వివరించారు. పశ్చిమాసియా అంతటా అమెరికా, ఇజ్రాయెల్ లక్ష్యాలపై ఇరాన్ బలగాలు 100కు పైగా విడత దాడులు చేసినట్లు గుర్తు చేశారు. మా కొత్త ఆయుధం అమెరికా గుండెల్లో రైళ్లు పరిగెత్తించడం ఖాయమన్నారు.

# కవిత పార్టీ పేరు తెలంగాణ రక్షణ సేన

మొదటి తరువాయి

పునరుజ్జీవం కోసం చేస్తున్న కృషిని కొనసాగిస్తా. రాష్ట్ర అస్తిత్వ పరిరక్షణెళి ధ్యేయంగా అంకితభావంతో పనిచేస్తా' అని కవిత 'ఎక్స్' వేదికగా పోస్టు చేశారు. ఈ నెల 25న కవిత ప్రకటించిన రాజకీయ పార్టీ 'టీఆర్ఎస్'కు కేంద్ర ఎన్నికల సంఘం ఆమోదముద్ర వేసిన విషయం తెలిసిందే. తెలంగాణ రాష్ట్ర సేన బదులు 'తెలంగాణ రక్షణ సేన' పేరును ఆమోదించింది. టీఆర్ఎస్ పార్టీకి అనుమతిస్తూ బంజారాహిల్స్‌లోని కవిత నివాసంలో ఎన్నికల సంఘం అధికారులు ఆమెకు లేఖ అందజేశారు. పార్టీ పేరుపై పత్రికల్లో ప్రకటన ఇవ్వాలని కవితకు ఈసీ సూచించింది. అదేవిధంగా కొత్త పార్టీ పేరుపై అభ్యంతరాలుంటే 30 రోజుల్లోపు తమ దృష్టికి తీసుకురావాలని తెలిపింది.

# నేనసలే మంచి వాడిని కాను

మొదటి తరువాయి

వారు రాజీ పడాలనుకుంటున్నారు. నేను దిగ్బంధనాన్ని కొనసాగించడం వారికి ఇష్టం లేదు. ఎత్తివేయడం నాకు ఇష్టం లేదు. ఎందుకంటే వారు అణ్వాయుధాన్ని కలిగి ఉండడానికి వీల్లేదు' అని ట్రంప్ స్పష్టం చేశారు . కాగా, శాంతి ఒప్పందానికి అంగీకరించేలా ట్రంప్ చేస్తున్న బెదిరింపులపై ఇరాన్ ఆగ్రహం వ్యక్తం చేసింది (జా ఎసజీని బి।నిబతినీనిబ). అమెరికా మోసపూరిత ప్రణాళిక ఓడిపోతుందని, దిగ్బంధనం ద్వారా దేశంలో అంతర్గత కలహాలను సృష్టించాలనే ట్రంప్ ప్రణాళిక ఎన్నటికీ సఫలం కాదని ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ మొహమ్మద్ బఘేర్ ఘాలిబాఫ్ పేర్కొన్నారు. ఏదేమైనా అమెరికా-ఇరాన్ మధ్య ప్రస్తుతానికి శాంతి చర్చలు జరగడం లేదు. ఇదిలావుంటే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌ను మరోసారి తీవ్రంగా బెదిరించారు. నిలిచిపోయిన అణు కార్యక్రమం చర్చలపై ఇరాన్ త్వరగా తేల్చాలని, తెలివిగా వ్యవహరించాలని ట్రంప్ తన ట్రూత్ సోషల్ మీడియాలో తుపాకితో ఉన్న ఫొటోను పోస్టు చేశారు. దీంతో ఇది నెట్టింట వైరల్ అయింది. యుద్ధం ముగిసిన తరువాతే అణు కార్యక్రమంపై చర్చలని ఇరాన్ తేల్చి చెప్పిన నేపథ్యంలో ట్రంప్ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ట్రంప్ తన పోస్ట్‌లో, 'ఇరాన్ తమ పనిని సరిగ్గా చేయ లేకపోతోంది. వారికి అణురహిత ఒప్పందంపై ఎలా సంతకం చేయాలో తెలియదు. వారు త్వరగా తెలివిగా వ్యవహరించాలి!' అని రాసుకొచ్చారు. ఈ పోస్ట్‌తో పాటు, ట్రంప్ తన ఎఐ రూపొందించిన చిత్రాన్ని కూడా పంచుకున్నారు, అందులో ఆయన అసాల్ట్ రైఫిల్‌ను పట్టుకొని ఉండగా, వెనుక పర్వత ప్రాంతంలో బాంబులు పేలుతున్నాయి. ఆ చిత్రంపై 'నో మోర్ మిస్టర్ నైస్ గై- (ఇకపై మంచివాడిగా ఉండను!) అని బ్యానర్ ఉంది. అమెరికా-ఇరాన్ మధ్య ఉన్న సున్ని తమైన కాల్పుల విరమణ ఒప్పందంపై అనిశ్చితి పెరుగు తున్న నేపథ్యంలో ట్రంప్ ఈ బెదిరింపులకు దిగడం గమనార్హం. ఇరాన్ ఓడ రేవులను దిగ్బంధి ంచాలని ట్రంప్ ఆదేశించారని వాల్ స్ట్రీట్ జర్నల్ బుధవారం నివేదించింది. ఈ కథనం ప్రకారం ఇరాన్ తన అణు కార్యక్రమాన్ని వదులుకునేలా ఒత్తిడి తెచ్చేందుకు ఆ దేశ ఓడరేవులను సుదీర్ఘకాలం పాటు దిగ్బం ధించడానికి సిద్ధం కావాలని ట్రంప్ జాతీయ భద్రతా అధికారులను ఆదేశించారు. ఇరాన్ చిత్తశుద్ధితో చర్చలు జరపడం లేదని ట్రంప్ భావిస్తున్నారు. ఇరాన్ తన యురేనియం శుద్ధిని 20 ఏళ్ల పాటు నిలిపివేసేలా, ఆ తర్వాత కఠినమైన ఆంక్షలను అంగీకరించేలా బలవంతం చేయాలని ఆయన ఆశిస్తున్నారని ఆ కథనం తెలిపింది. అమెరికా తమ దేశ నౌకలను స్వాధీనం చేసుకోవడాన్ని ఇరాన్ సముద్రపు దొంగతనంగా అభివర్ణించింది. ఈ వివాదంపై ఐక్యరాజ్య సమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెర్రెస్‌కు, భద్రతా మండలికి ఇరాన్ రాయబారి అమీర్ సయీద్ ఇరవాని అధికారికం గా ఫిర్యాదు చేశారు. అమెరికా చర్యలు అంతర్జాతీయ వాణిజ్యంలో చట్టవిరుద్ధమైనవని ఆయన పేర్కొన్నారు.

# బెంగాల్లో విజయం ముమ్మాటికీ టిఎంసిదే

మొదటి తరువాయి

విజయం మాత్రం టీఎంసీదే అని తేల్చి చెప్పారు. మరోవైపు ఎగ్జిట్ పోల్స్ అంచనాలపైనా మమతా బెనర్జీ నిప్పులు చెరిగారు. ఎగ్జిట్ పోల్ గణాంకాలను బీజేపీ కార్యాలయం నుంచే విడుదల చేశారంటూ ఆరోపణలు గుప్పించారు. తమ పార్టీ కార్యకర్తలు, నేతల్లో భయాందోళనలు సృష్టించేందుకు బీజేపీ సంఖ్యలను తారుమారు చేసిందని మండిపడ్డారు. ఎగ్జిట్ పోల్స్ అంచనాలతో తన మద్దతుదారుల మనోస్థైర్యాన్ని దెబ్బతీసేందుకు కుట్ర చేశారని ధ్వజమెత్తారు. రెండో దశ ఎన్నిక వేళ తన నియోజకవర్గం భవానీపూర్‌లో రాత్రంతా దాడులు జరిగాయని మమతా ఆరోపించారు. ఓట్ల లెక్కింపు నాడు పార్టీ కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని మమతా కోరారు. రాష్ట్ర ప్రజలంతా ఐక్యంగా ఉండి లెక్కింపును నిశితంగా గమనించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఎన్నికల్లో విజయం టీఎంసీదే అని మరోసారి స్పష్టం చేశారు మమతా బెనర్జీ. కాగా, బుధవారం సాయంత్రం పశ్చిమ బెంగాల్ ఎన్నికలు ముగిశాయి. దీంతో వెంటనే ఎగ్జిట్ పోల్స్ విడుదల అయ్యాయి. అందులో మెజారిటీ పోల్స్.. బీజేపీనే ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని పేర్కొన్నాయి. దీనిపై మమతా బెనర్జీ స్పందిస్తూ వీడియో సందేశం రిలీజ్ చేశారు.

# ఆపరేషన్ దేవ్.. ఫెర్టిలిటీ.. హైటెన్షన్!

మొదటి తరువాయి

గ్యాంగ్‌ను నడుపుతున్నట్టు పోలీసులు గుర్తించారు. లోతైన దర్యాప్తు కోసం హైదరాబాద్‌కు చేరుకున్న గుజరాత్ పోలీసులు ఫెర్టిలిటీ సెంటర్లపై విచారణను ముమ్మరం చేశారు.

# బెంగాల్ ఎగ్జిట్ పోల్స్ వెల్లడించం..

## యాక్సిస్ మై ఇండియా



న్యూఢిల్లీ:
పశ్చిమ బెంగాల్ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి తమ సంస్థ ఎగ్జిట్‌పోల్ ఫలితాలను వెల్లడించదని యాక్సిస్ మై ఇండియా వెల్లడించింది. ఈ సంస్థ వ్యవస్థాపకుడు ప్రదీప్ గుప్తా మీడియాతో మాట్లాడారు. డాటా నాణ్యత, ప్రతిస్పందన పంపిణీ, గణాంక విశ్వాస స్థాయిలపై వివరణాత్మక అంతర్గత సమీక్ష నిర్వహించిన తర్వాత ఎగ్జిట్‌పోల్ ఫలితాలను విడుదల చేయరాదని నిర్ణయించామని గుప్తా తెలిపారు.తాము ఎవరికి ఓటు వేశామనే విషయాన్ని చెప్పకుండా మౌనం వహించడానికే ఓటర్లు మొగ్గుచూపారని ఆయన చెప్పారు. 16 క్షేత్రస్థాయి వ్యక్తిగత యూనిట్లతో 80 మంది శిక్షణ పొందిన సర్వేయర్లతో ప్రామాణీకరించిన ఎగ్జిట్‌పోల్స్ విధానాలను అవలంబించి 13,250 మంది పౌరుల నుంచి శాంపిల్స్ సేకరించినట్టు తెలిపారు. అయితే తాము వివరాలు సేకరించడానికి ప్రయత్నించిన 70 శాతం మంది సర్వేలో పాల్గొనడానికి నిరాకరించారని తెలిపారు. వారిలో చాలామంది మౌనంగా ఉండటానికే ఇష్టపడ్డారన్నారు. ఈ క్రమంలో సేకరించిన డాటా విడుదల చేసినా, అది ఓటర్ల వాస్తవిక అభిప్రాయాలను ప్రతిబింబించే అవకాశం లేదని భావించి ఫలితాలను నిలిపివేసినట్టు గుప్తా తెలిపారు.

# వస్తువుల నాణ్యత విషయంలో రాజీపడొద్దు

మొదటి తరువాయి

ఎ.రేవంత్ రెడ్డి గురువారం సాయంత్రం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో దుస్తులు, నోటు పుస్తకాలు, ట్రంక్ పెట్టెలు, ఇతర సామగ్రి సరఫరాకు సంబంధించి ఏ శాఖకు ఆ శాఖ ప్రొక్యూర్‌మెంట్, సరఫరా చేపట్టడంతో అవకతవకలకు ఆస్కారం ఉండేదన్నారు. వాటిని అరికట్టేందుకు సెంట్రలైజ్డ్ ప్రొక్యూర్‌మెంట్ విధానాన్ని తీసుకువచ్చామని సీఎం తెలిపారు. అటువంటి అవకతవకలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని స్పష్టం చేశారు. విద్యార్థులకు ప్రయోజనం చేకూర్చేందుకు ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందనీ, సరఫరాదారుల ప్రయోజనాలు కాపాడేందుకు కాదన్నారు. విద్యార్థులకు అందజేసే నోటు పుస్తకాలు, ట్రంక్ పెట్టెలు, ప్లేట్లు, గ్లాసులు, ట్రాక్ షూట్లు, బెడ్ షీట్లు, స్కూల్ బ్యాగులు, ఐడీ కార్డులు, యూనిఫాంలు అన్నీ నాణ్యమైనవే ఉండాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. నాణ్యతతో పాటు సకాలంలో అందడంపైనా ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. జూన్ 15 నాటికి విద్యార్థులకు అవసరమైన సామగ్రి అందాలనీ, ఆ వెంటనే సరఫరాదారులకు చెల్లింపులు పూర్తి చేస్తామని సీఎం తెలిపారు.

**మండల స్థాయిలో నోడల్ అధికారిని నియమించాలి**

విద్యార్థులకు అందజేసే వస్తువులకు సంబంధించి మండల స్థాయిలో ఒక నోడల్ అధికారిని నియమించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. అక్కడి నుంచి క్షేత్ర స్థాయిలో గ్రామాల్లోని పాఠశాలలు, హాస్టళ్లకు వస్తువుల సరఫరా జరిగేలా చర్యలు చేపట్టాలనీ, సరఫరాకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు తీయించాలని అన్నారు. అదే విధంగా ప్రతి విద్యార్థికి అవసరమైన సామగ్రి అందిందా లేదా చెక్ చేసుకోవాలని ఆయన ఆదేశించారు. నోటు పుస్తకాలు, యూనిఫాం, ఇతర సామగ్రిని అందుకున్న తర్వాత వారి భావాలను తెలియజేసేందుకు విద్యార్థుల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకోవాలని అధికారులకు సీఎం సూచించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, విద్యాశాఖల మధ్య సమన్వయానికి ఒక కమిటీని నియమించాలని ఆదేశించారు. సమీక్షలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి, ఎంపీ వేం నరేందర్ రెడ్డి, సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాసులు, గిరిజన సంక్షేమ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సబ్యసాచి ఘోష్, విద్యా శాఖ కార్యదర్శి యోగితా రాణా, మైనారిటీ సంక్షేమ శాఖ కార్యదర్శి షఫీఉల్లా, బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి బాల మాయాదేవి, సెర్ప్ సీఈవో దివ్య, ఉన్నత విద్యా శాఖ కమిషనర్ శ్రీదేవసేన, పాఠశాల విద్యా శాఖ డైరెక్టర్ డాక్టర్ నవీన్ నికోలస్, గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి సంతోష్, టీజీబీసీడబ్ల్యూఆర్ఐఈఎస్ కార్యదర్శి బి.సైదులు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు రాష్ట్రాలకు చల్లటి కబురు

మొదటి తరువాయి

అవకాశం ఉందని తెలిపింది. ఈదురు గాలులు సహా పిడుగులతో కూడిన జల్లులు కురుస్తాయని.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరించారు. అమరావతి వాతావరణ కేంద్రం ప్రకారం.. దక్షిణ అంతర్గత కర్ణాటక నుంచి తమిళనాడు మీదుగా మన్నార్ గల్ఫ్ వరకు సగటు సముద్ర మట్టానికి 0.9 కి.మీ. ఎత్తులో ద్రోణి విస్తరించి ఉంది. ఫలితంగా.. ఏపీలోని దక్షిణ కోస్తా, రాయలసీమ ప్రాంతాల్లో మూడు రోజుల పాటు అక్కడక్కడా వర్షాలు కురిసే అవకాశముంది. గురువారం తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు లేదా పిడుగులతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే ఛాన్స్ ఉంది. ఈ నేపథ్యంలో గంటకు 50- 60 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశముంది. శుక్ర, శనివారాల్లో పలు చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురవడం సహా గంటకు సుమారు 40 - 50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే ఛాన్స్ ఉంది. ఈ నేపథ్యంలో వేడి, తేమ సహా అసౌకర్యమైన వాతావరణ పరిస్థితులు ఏర్పడనున్నట్టు సమాచారం. హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకారం.. ద్రోణి/వాయు అస్థిరత ఇప్పుడు దక్షిణ అంతర్గత కర్ణాటక నుంచి తమిళనాడు మీదుగా మన్నార్ గల్ఫ్ వరకు సగటు సముద్ర మట్టానికి 0.9 కి.మీ. ఎత్తులో విస్తరించి ఉంది. అంతర్గత మహారాష్ట్ర సహా దానిని ఆనుకుని ఉన్న తెలంగాణపై సముద్ర మట్టానికి 3.1 కి.మీ. ఎత్తులో ఒక ప్రతిచక్రవాత వలయం ఏర్పడింది. దీంతో రానున్న మూడు రోజుల్లో కొన్ని జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉంది. రాష్ట్రంలో రానున్న మూడు రోజులలో గరిష్ఠ ఉష్ణోగ్రతలు దాదాపు ఇదే స్థాయిలో కొనసాగే అవకాశం ఉంది.ఇదిలావుంటే తెలుగు రాష్ట్రాల్లో ఎండలు మండిపోతున్నాయి. హైదరాబాద్, వరంగల్, ఆదిలాబాద్, విశాఖ, విజయవాడ, నెల్లూరు వంటి ప్రాంతాల్లో ఎండలు దంచికొడుతున్నాయి. తెలంగాణలో వడదెబ్బ మృతుల సంఖ్య పెరిగిపోతోంది. పగలంతా ఎండ కొడుతుండగా.. సాయంత్రం మాత్రం అక్కడక్కడా వర్షాలు కురుస్తున్నాయి. మరోవైపు గురు, శుక్రవారాల్లో అక్కడక్కడా తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ చెబుతోంది. ఏపీలోనూ పిడుగులతో కూడిన వర్షాలు కురిసే సూచనలు కనిపిస్తున్నాయని అధికారులు తెలిపారు.

# డాలర్ దెబ్బకు రూపాయి ఢమాల్

**రూ.95.34 రికార్డు క్షీణత..వడ్డీ రేట్లు పెరగొచ్చు..**



ముంబయి
: అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్‌లో రూపాయి విలువ చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా రికార్ కనిష్టాన్ని చవి చూసింది. పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతల కారణంగా అంతర్జాతీయ మార్కెట్‌లో ముడిచమురు ధరలు పెరగడం, దేశీయ స్టాక్ మార్కెట్లలో అమ్మకాలు వెల్లువెత్తడం, ఫారెక్స్ రిజర్వులపై ఒత్తిడి, ద్రవ్య లోటు పెరగడం తదితర పరిణామాలతో రూపాయి విలువ అగాథంలోకి పడిపోయింది. గురువారం ఇంటర్‌బ్యాంక్ ఫారిన్ ఎక్స్ఛేంజీలో డాలర్‌తో రూపాయి విలువ 95.01 వద్ద ప్రారంభమైంది. ఓ దశలో కొంత పుంజుకుని 95.25 వద్ద నమోదయ్యింది. తుదకు 0.51 శాతం లేదా 46 పైసలు క్షీణించి 95.34 వద్ద ముగిసింది. ఇంతక్రితం మార్చి 30న 95.24 ఆల్‌టైం కనిష్టాన్ని తాకింది. ఆ తర్వాత మరింత పడిపోవడం ఇదే తొలిసారి. బుధవారం సెషన్‌లో 84.85 వద్ద నమోదయ్యింది.

**ద్రవ్యోల్బణ ఒత్తిడి..**

అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లలో ఎటువంటి మార్పులు చేయకపోవడం, పెరిగిన చమురు ధరల వల్ల ద్రవ్యోల్బణ ఒత్తిడి పెరగడం భారత కరెన్సీపై ప్రభావాన్ని చూపింది. పశ్చిమాసియా సంక్షోభం కారణంగా ఇన్వెస్టర్లు అప్రమత్తంగా వ్యవహరించడం, విదేశీ నిధులు బయటకు వెళ్లిపోతుండటంతో రూపాయిపై తీవ్ర ఒత్తిడి కొనసాగుతోంది. రూపాయికి మద్దతును ఇవ్వడానికి గత నెల చివరిలో, ఈ నెల ప్రారంభంలో కేంద్ర బ్యాంక్ చేపట్టిన కరెన్సీ మద్దతు చర్యల వల్ల వచ్చిన లాభాలు హరించుకుపోయాయి. ఈ నేపథ్యంలో ఆర్బీఐ మరిన్ని కొత్త చర్యలు తీసుకోకపోతే గడ్డుకాలమే నని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. రూపాయిపై ఒత్తిడి ఇలాగే కొనసాగితే, స్పాట్ కరెన్సీ మార్కెట్‌లో చమురు సంబంధిత డాలర్ డిమాండ్‌ను నియంత్రించడం, బంగారం దిగుమతులను తగ్గించడం, కరెన్సీకి మద్దతుగా ద్రవ్య విధానాన్ని కఠినతరం చేయడం వంటి చర్యలను రిజర్వ్ బ్యాంక్ పరిశీలించవచ్చని విశ్లేషకులు చెబుతున్నారు.

# జర్నలిస్ట్‌లకు అక్రిడిటేషన్ కార్డులు

మొదటి తరువాయి

15 రోజుల్లో అందరికీ..
దేశంలో అత్యుత్తమ విధానాలతో అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలనే ఉద్దేశంతోనే ఇంతకాలం ఆలస్యం జరిగిందని మంత్రి చెప్పారు. సుమారు 4546 వేల మంది అర్హత కలిగి ఉండాలి తమ ప్రభుత్వం ఇచ్చిన జీవోలు ఉండేవని ఇదే గత ప్రభుత్వంలో 32 వేల మంది నుంచి 35 వేల మంది మాత్రమే ఉండేవన్నారు. గతంలో పొడిగించిన అక్రిడిటేషన్ల గడువు ఇవాల్టితో ముగిసిందని కొత్త కార్డులు ఇస్తామన్నారు. ఇప్పటికే స్టేట్ కార్డుల్లో 2500 మందికి క్లియర్ చేశామని జిల్లా స్థాయిలో అర్హత కలిగిన జర్నలిస్టులకు కార్డులు ఇచ్చేలా అధికారులకు ఆదేశాలు ఇస్తున్నామన్నారు. 15 రోజుల్లో అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేస్తామని తెలిపారు. కొత్త దరఖాస్తులకు డెడ్ లైన్ పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. దాంతో కొత్తగా ఎన్ని కార్డులు మంజూరు చేశామో సంఖ్య తెలిస్తే దాని ఆధారంగా జర్నలిస్టులకు సంక్షేమ పథకాలు అమలు చేసే విషయంలో ప్రభుత్వం సానుకూల ఆలోచన చేయడానికి అవకాశం ఉంటుందన్నారు.

**నేటి నుంచి జిల్లాల్లో పంపిణీ**

తెలంగాణ రాష్ట్రంలోని జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డుల జారీ ప్రక్రియపై రాష్ట్ర ప్రభుత్వం కీలక ఆదేశాలు జారీ చేసింది. మే 1 నుంచి 10లోపు అర్హులైన జర్నలిస్టులందరికీ కొత్త అక్రిడిటేషన్ కార్డులను అందజేయాలని సమాచార పౌర సంబంధాల శాఖ స్పష్టం చేసింది. 2022-2024 సంవత్సరాలకు గాను గతంలో జారీ చేసిన అక్రిడిటేషన్ కార్డుల గడువు ఈ నెల 30తో ముగియనుంది. ఈ నేపథ్యంలో జర్నలిస్టులకు ఇబ్బంది కలగకుండా కొత్త కార్డుల జారీ ప్రక్రియను వేగవంతం చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

**కలెక్టర్లకు కీలక ఆదేశాలు..**

సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి నిర్వహించిన సమీక్షా సమావేశంలో తీసుకున్న నిర్ణయం మేరకు, స్పెషల్ కమిషనర్ జి.ముకుంద రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. ప్రతి జిల్లాలో జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సమావేశాలను నేటి లోగా పూర్తి చేయాలని తెలిపారు. ఆయా అక్రిడిటేషన్ కమిటీల ఆమోదం పొందిన అర్హులైన జర్నలిస్టులకు మే 1 నుంచి మే 10లోపు అక్రిడిటేషన్ కార్డులను జారీ చేయాలని ఆదేశించారు. ఈ ప్రక్రియను నిర్ణీత గడువులోగా పూర్తి చేసి, ప్రభుత్వానికి నివేదికను పంపాలని కలెక్టర్లకు సమాచారం అందించారు. ఈ మేరకు జిల్లా పౌర సంబంధాల అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం సూచించింది. ప్రభుత్వ తాజా నిర్ణయంతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వేలాది మంది జర్నలిస్టులకు లబ్ధి చేకూరనుంది.


# కేంద్రం తీరుపై.. సుప్రీం ఆగ్రహం!

మొదటి తరువాయి

మేడమ్, ముందు పౌరులను గౌరవించడం నేర్చుకోండి" అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

-తుది నిర్ణయం బాధితురాలికే..

కాగా, అత్యాచార బాధితులు గర్భం దాల్చినప్పుడు.. ఏ సమయంలోనైనా అబార్షన్ చేసుకునేలా కొత్త చట్టాన్ని తీసుకురావాలని కేంద్రానికి సూచించింది. 14 ఏళ్ల బాలికకు సంబంధించి 30 వారాల గర్భవిచ్ఛిత్తికి ఇటీవల సుప్రీంకోర్టు అనుమతి ఇచ్చింది. ఈ నిర్ణయంపై ఎయిమ్స్ వైద్యులు సుప్రీంకోర్టులో 'క్యురేటివ్ పిటిషన్' దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై గురువారం విచారణ జరిగింది. గర్భం దాల్చిన ఈ దశలో (30 వారాలు) గర్భవిచ్ఛిత్తి చేస్తే.. భవిష్యత్తులో బాలిక ఆరోగ్యాలపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందని ఎయిమ్స్ తరపు న్యాయవాదులు కోర్టుకు తెలిపారు. కోర్టు స్పందిస్తూ.. వైద్యుల సూచనల నేపథ్యంలో.. తుది నిర్ణయాన్ని



బాధితురాలు, ఆమె తల్లిదండ్రులకే వదిలేస్తున్నట్లు స్పష్టం చేసింది.

-ప్రభుత్వానికి హక్కు లేదని..

ఈ సమయంలోనే అదనపు సొలిసిటర్ జనరల్ ఐశ్వర్య భాటి గతంలో సుప్రీం కోర్టు ఇచ్చిన ఆదేశాలను వ్యతిరేకించారు. దీనిపై ఆగ్రహం వ్యక్తం చేసిన భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ కోర్టు ఇచ్చిన తీర్పును బాధితురాలు లేదా ఆమె కుటుంబ సభ్యులు మాత్రమే సవాలు చేయగలరని, ఈ విషయంలో ప్రభుత్వానికి ఆ హక్కు లేదని ధర్మాసనం స్పష్టం చేసింది. ఈ దశలో గర్భవిచ్ఛిత్తి సాధ్యం కాదని, బిడ్డకు జన్మనిచ్చి దత్తతకు ఇవ్వడమే ఏకైక మార్గమని ప్రభుత్వ న్యాయవాది వాదించారు. ఈ వాదనను కోర్టు తోసిపుచ్చింది. ఇదే ధర్మాసనంలోని మరో న్యాయమూర్తి జస్టిస్ జాయ్ మాల్యా బాగ్చి జోక్యం చేసుకుంటూ, "మేము వ్యక్తిగత ఎంపికలను గౌరవిస్తాము, మీరు కూడా అలాగే గౌరవించాలి" అని ప్రభుత్వానికి హితవు పలికారు. ప్రభుత్వ పిటిషన్‌ను కొట్టివేస్తూ, బాధితురాలి హక్కులకే అత్యున్నత న్యాయస్థానం పీఠం వేసింది. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి కీలక సూచనలు చేసింది. అత్యాచార బాధితులు గర్భం దాల్చినప్పుడు.. ఏ సమయంలోనైనా దానిని తొలగించుకునేలా కొత్త చట్టాన్ని తీసుకురావాలని కేంద్రానికి సూచించింది.

## నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్




**దేవరకొండ ఏప్రిల్ ఏప్రిల్ 30( మహాప్రభ)**
దేవరకొండ మండలంలోని శేరిపల్లి గ్రామానికి చెందిన ఇంద్రకంటి సునీత – శ్రీనివాస చారికుమారుడు వివాహ వేడుకల్లో భాగంగా చింతపల్లి సాయి బాబా గుడి ఎదురుగా సాయి సుమంగళి గార్డెన్లో జరిగిన వివాహ వేడుక మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని, నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్. ఈ కార్యక్రమంలో నల్గొండ పార్లమెంట్ కో ఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, నాయకులు ముచ్చర్ల శ్రీకాంత్, తూలచ్య నాయక్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతావత్ భీల్యానాయక్



**దేవరకొండ ఏప్రిల్ 30 ( మహాప్రభ )**
నియోజకవర్గంలోని కొండమల్లేపల్లి మండలం లోని రామునిగుండ్ల తండా కు చెందిన మాజీ సర్పంచ్ రమావత్ అరుణ- శక్రునాయక్ ల చిన్నారులు నిషాంత్-అరుష్ ల నూతన పట్టువస్త్రఅలంకరణ కార్యక్రమం లో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించిన బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు కేతావత్ భీల్యానాయక్ ఆయనవెంట పార్టీ కౌన్సిలర్లు కేతావత్ రూప్లా నాయక్ , వీరమోని అంజి గౌడ్, పులిజాల జాని , పొట్ల మధు, వేముల రాజు , భవాని శ్రీధర్ ,తదితరులు ఉన్నారు

## చింతపల్లి మండలం దేవుళ్ళ తండా వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

### తొమ్మిదేళ్ల బాలిక మృతి




**దేవరకొండ డివిజన్ ఏప్రిల్ 30( మహాప్రభ))**
చింతపల్లి మండల పరిధిలోని దేవుళ్ల తండా వద్ద రాష్ట్ర రహదారి పై గురువారం ఉదయం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో తొమ్మిదేళ్ల బాలిక మృతి చెందింది. హైదరాబాద్ నుండి వస్తున్న AP 07 CN 6992 నెంబర్ గల i20 కారును, ఎదురుగా హైదరాబాద్ వైపు వెళ్తున్న AP 29 TB 5429 నెంబర్ గల లారీ ఢీకొట్టడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ప్రమాద సమయంలో కారులో పొనుగుబాటి కోదండ రామాంజనేయ శర్మ, ఆయన భార్య బాలాగౌరీ, కుమార్తె అనంత విభావాని, కుమారుడు ఇషాన్ గుహ ప్రయాణిస్తున్నారు. ఢీకొన్న వేగం తీవ్రంగా ఉండటంతో కారు నుజ్జునుజ్జు అయింది. తొమ్మిదేళ్ల బాలిక పొనుగుబాటి విభావాని తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందగా, మిగిలిన ముగ్గురు కుటుంబ సభ్యులు గాయపడ్డారు. గాయపడిన వారిని వెంటనే హైదరాబాద్‌లోని మలక్‌పేట యశోద ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం వారి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. బాధితుడైన రామాంజనేయ శర్మ తండ్రి హనుమంతు వరప్రసాద్ రావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ప్రమాద స్థలాన్ని పరిశీలించిన పోలీసులు లారీ డ్రైవర్ నిర్లక్ష్యం, అతివేగంపై విచారణ చేపట్టారు. "ప్రమాదంపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నాము. ప్రాథమికంగా అతివేగమే ప్రమాదానికి కారణమని భావిస్తున్నాము" అని ఎస్ఐ ముత్యాల రామ్మూర్తి తెలిపారు.

## మద్యం విక్రయానికి టైం నియంత్రణ పాటించాలని నోటీసులు



**శివంపేట, ఏప్రిల్ 30 (మహాప్రభ)**
శివంపేట్ మండలంలోని చండి గ్రామంలో బెల్ట్ దుకాణాల్లో మద్యం విక్రయాన్ని రాత్రి 9 గంటల వరకు మాత్రమే అనుమతించాలని గ్రామ సర్పంచ్ ప్రవీణ్ గౌడ్, పంచాయతీ కార్యదర్శి యాదగిరి ఆధ్వర్యంలో గ్రామస్తులతో కలిసి ఆయా దుకాణదారులకు నోటీసులు జారీ చేశారు. రాత్రి 9 తర్వాత ఎవరైనా మద్యం విక్రయాలు జరిపితే గ్రామ పంచాయతీ తరపున చర్యలు తీసుకుంటామని సూచించారు. కార్యక్రమంలో గ్రామస్తులు, తదితరులు ఉన్నారు.

# విద్యతోనే సమాజం ఎదుగుతుంది





**-విద్యార్థుల భవిష్యత్ బలపడే దిశగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుంది.**
**-శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్**

**దేవరకొండ ఏప్రిల్ 30( మహాప్రభ )**
దేవరకొండనియోజకవర్గంలోని కొండల్లేపల్లి మండలం కోల్ ముంతల్ పహాడ్ గ్రామ రైతు వేదిక వద్ద 20 ఎకరాల్లో 200 కోట్లతో నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ పనులను రాష్ట్ర ఆర్ అండ్ బి శాఖ మంత్రి వర్యులుకోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, శాసన మండలి సభ్యులుగుత్తా సుఖేందర్ రెడ్డి మరియు జిల్లా కలెక్టర్ బి. చంద్ర శేఖర్ గారితో కలిసి శంకుస్థాపన చేసిన శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ మా ప్రభుత్వం "విద్యతోనే సామాజిక మార్పు సాధ్యం" అన్న నమ్మకంతో, రాష్ట్రంలోని విద్యావ్యవస్థను అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేస్తోంది ఆయన అన్నారు దేవరకొండలో నిర్మిస్తున్న ఈ స్కూల్ భవిష్యత్తు తరాలకు మార్గదర్శకంగా, ఒక గేమ్‌చేంజర్‌గా నిలుస్తుందని అన్నారు. ప్రతి నియోజకవర్గంలో ఒక యంగ్ ఇండియా స్కూల్ ఏర్పాటు చేయాలన్న లక్ష్యంతో, దేవరకొండలో అత్యాధునిక సౌకర్యాలతో ఈ ప్రాజెక్ట్‌ను వేగంగా ముందుకు తీసుకొని రాష్ట్ర ముఖ్య మంత్రి వర్యులు ఎ. రేవంత్ రెడ్డి గారితో కలిసి ప్రారంభం చేసుకుందాం అని తెలిపారు . విద్యార్థులు, ఉపాధ్యాయులు క్యాంపస్‌లోనే ఉండే విధంగా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నాం అని ఆయన తెలిపారు విద్యార్థుల సమగ్రాభివృద్ధికి, క్రీడా కార్యక్రమాలకు పూర్తి ప్రాధాన్యత ఇస్తున్నాం. దేశంలో ఎక్కడా లేని ఈ సమగ్ర ఇంటిగ్రేటెడ్ స్కూల్ మోడల్ తెలంగాణ ప్రభుత్వ దూరదృష్టికి నిదర్శనం అని ఆయన తెలిపారు. పనులు వేగంగా సాగేందుకు ప్రతి 15 రోజులకు నిధులు విడుదల చేస్తున్నాం అని మంత్రి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ వెంటనే డైట్ చార్జీలను 40%, కాస్మెటిక్ చార్జీలను 200% పెంచి, విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందేలా చర్యలు తీసుకున్నాం అని ఆయన తెలిపారు ప్రజా ప్రతినిధులు, అధికారులు విద్యార్థులతో కలిసి భోజనం చేసి వారి సమస్యలు తెలుసుకునే విధానాన్ని అమలు చేస్తున్నాం అని తెలిపారు. గ్రామీణ రహదారి సదుపాయాల అభివృద్ధి ద్వారా ప్రజల ప్రయాణ సౌలభ్యం పెరుగుతుందని, అలాగే స్థానిక ఆర్థిక కార్యకలాపాలకు కూడా ఇది ఊతమిస్తుందని ఆయన పేర్కొన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతులను మరింత బలోపేతం చేస్తూ ప్రతి గ్రామాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్తామని స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో నాణ్యమైన రహదారులు అందుబాటులోకి రావడం వల్ల రవాణా సౌకర్యం మెరుగుపడటంతో పాటు, స్థానిక ఆర్థిక వ్యవస్థకు కొత్త అవకాశాలు ఏర్పడతాయని తెలిపారు. ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడం ప్రభుత్వ సంకల్పమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. దేవరకొండలో ఉన్న 100 పడకల ఆసుపత్రిని 200 పడకలుగా చేయాలని మంత్రి నీ కోరారు దేవరకొండలో ఉన్న పెండింగ్ ప్రాజెక్టులు అన్ని త్వరితగతిన పూర్తి చేసి రైతంగానికి సాగునీరు అందించాలనే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం పని చేస్తుంది అన్నారు కొండమల్లేపల్లి గ్రామంలోని కస్తూర్బ గాంధీ బాలికల విద్యాలయంలో 80. 00 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న ప్రహరీ గోడ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తారు.ఈ కార్యక్రమంలో నల్గొండ మేయర్ చైతన్య శ్రీనివాస్ రెడ్డి రామ్మోషన్,మన్సిపల్ చైర్మన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు,వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్లు నాయిని జమున మాధవరెడ్డి, దొంతం అలివేలు సంజీవరెడ్డి, ఆర్డీవో రమణా రెడ్డి , డి ఈ ఓ ,కోల్ ముంతల్ పహాడ్ గ్రామ సరస్వతి రవినాయక్ ,సర్పంచ్ యుగేందర్ రెడ్డి,వైస్ ప్రెసిడెంట్ మెగా ఇంజనీరింగ్ సంస్థ లక్ష్మారెడ్డి, ఎస్ ఇ ఎస్ ,ఉ ఈ డబ్ల్యు ఐ డి సి , నల్గొండ పార్లమెంట్ కో ఆర్డినేట్ సిరాజ్ ఖాన్, మాజీ మున్సిపల్ ఛైర్మన్ ఆలంపల్లి నర్సింహా, మండల మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు,మండల పార్టీ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, సర్పంచులు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగ కూర్మా నరసింహ
# స్వామి కళ్యాణ మహోత్సవం

**-భారీగా హాజరైన భక్తులు ప్రజాప్రతినిధులు..**

**తూప్రాన్ ఏప్రిల్ 30,(మహాప్రభ)**
తూప్రాన్ శివారులోని రామాలయం సమీపంలోని అతి పురాతనమైన స్వయంభుగా వెలసిన శ్రీ కూర్మనారసింహస్వామి జయంతి కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగ నిర్వహించారు.. బుధవారం గురువారం రెండు రోజులపాటు స్వామివారికి ప్రత్యేక పూజలు ఆంజనేయ స్వామి వారికి చందన విలేయపదం ఆకు పూజ మరియు ధ్వజారోహణం సుదర్శన హోమం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవం ఓడి బియ్యం అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలను నిర్వాహకులు దేవాలయ కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు. అన్నప్రసాద కార్యక్రమాన్ని బజారు రూపేష్ అందించారు, నిర్వాహకులు కంటాయపాలెం వేణుగోపాల్ ఆలయ పురోహితులు అహోబిలం ప్రవీణ్ , తూప్రాన్ మున్సిపల్ వైస్ చైర్మన్ కొక్కొండ సమతా కాశిరెడ్డి, కౌన్సిలర్లు సబిత నాగేష్ ముదిరాజ్,
బొడ్డు జోత్స్న వేణు, మాజీ మున్సిపల్ చైర్మన్ మామిండ్ల జ్యోతి కృష్ణ, మాజీ శివంపేట ఎంపీపీ కల్లూరు హరికృష్ణ, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బొల్లంపల్లి బాబుల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు మామిడి వెంకటేష్, శ్రీశైలం గౌడ్, సీనియర్ పాత్రికేయులు జానకిరామ్ గౌడ్, నాగుల వేణుగోపాల్ గౌడ్, బిజెపి నాయకులు తాటి విట్టల్ మహేష్ గౌడ్ సంఖ్య యాదగిరి సాయి బాబా గౌడ్, శ్రీ వైష్ణవ సంగం సభ్యులు శ్రీ చూర్ణం విద్యాసాగర్ తిరునగరి డాక్టర్ ప్రదీప్ సింహ సుధాకర్, విష్ణు ,శ్రీధర్ ,రాము పాల్గొన్నారు.

## వైశాఖ శుద్ధ చతుర్దశి సందర్భంగా గురు పీఠంలో ప్రత్యేక పూజలు....



**శివంపేట,ఏప్రిల్ 30 (మహాప్రభ):**
శివంపేట మండలంలోని గూడూరు గ్రామంలో గల గురు పీఠంలో వైశాఖ శుద్ధ చతుర్దశి గురువారం సందర్భంగా శ్రీ గురు పీఠంలోని దత్తాత్రేయ మహా స్వామి పంచాయతనం గురుపరంపర, పంచవటి సహిత శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయంలో శ్రీ శాస్త్రుల శ్రీ వాత్సవ శర్మ ద్వారా నిత్య పూజలు జరుపబడినవి. జిల్లా గ్రంధాలయ చైర్మన్ శ్రీమతి చిలుముల సుహాసిన్ రెడ్డి గారు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుదర్శన్ గౌడ్ గారు,విశ్రాంత ఎంఈఓ శ్రీ రమణారెడ్డి, ఇండియన్ బ్యాంక్ మేనేజర్ శ్రీమతి లక్ష్మీ,ఇండియన్ బ్యాంక్ సిబ్బంది, గూడూరు మాజీ సర్పంచ్ శ్రీమతి స్వరాజ్యలక్ష్మి,శ్రీ గురు పీఠం ట్రస్ట్ సభ్యులుసూర్య కుమార్ గౌడ్ ఉమారాణి, రాజ్యం బిక్షపతి, శ్రీ గురు పీఠం సమన్వయకర్త కొంతాన్ పల్లి సత్యనారాయణ గౌడ్,కొత్త కుమ్మరి శ్రీకాంత్, కొత్త గొల్ల యాదగిరి, అవుసుల సాయిబాబా తదితర భక్తులు పాల్గొని శ్రీ షిరిడి సాయి కి మధ్యాహ్నం హారతి సమర్పించడమైనది. ఈరోజు పూజా కార్యక్రమానికి ఇండియన్ బ్యాంక్ మేనేజర్ శ్రీమతి లక్ష్మి అన్న ప్రసాద వితరణ చేయించడం జరిగినది. శ్రీమతి లక్ష్మీ గారిని శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీ సాయిబాబా శాలువతో బాబా వారి ఆశీస్సులు అందజేయడం జరిగింది. శ్రీమతి లక్ష్మీ గారు వారి కుటుంబ సభ్యులు ఎల్లప్పుడూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని ఆ గురుదేవుల ఆశీస్సులు సదా వారిపై వర్షించాలని శ్రీ గురు పీఠం సభ్యులు కోరుతున్నారు.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల నుంచి వచ్చిన భక్తులు పాల్గొని శ్రీ దత్తాత్రే మహా స్వామి మరియు శ్రీ షిరిడి సాయిబాబా ఆశీస్సులు పొందడం జరిగినది. మధ్యాహ్న హారతి తదుపరి భక్తులందరికీ అన్న ప్రసాద వితరణ, చల్లటి శుద్ధిచేసిన జలాని ఇవ్వడం జరిగినది అని భక్త మహాశయు లందరికి తెలియజేస్తున్నాం.

## కౌడిపల్లి వద్ద జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం



**నర్సాపూర్ ఏప్రిల్ 30 (మహాప్రభ):**
బైకును అతివేగముగా నడుపుతూ మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గంలోని కౌడిపల్లి సామాజిక అటవీ పెంపకం ప్లాంటేషన్ వద్ద ఆటోను ఓవర్ టెక్ చేయబోతుండగా ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయి వెనుక నుండి ఆటోని ఢీ కొన్నాడు ఈ రోడ్డు ప్రమాదంలో బైక్ నడుపుతున్న వ్యక్తి ఎడమ కాలు విరిగి తీవ్ర గాయాలయ్యాయి వివరాలకు వెళ్తే.. వెల్దుర్తి మండలం అందుల పల్లి గ్రామానికి చెందిన దినకర్ ఏడుపాయల వనదుర్గ మాత ఆలయం వద్ద ఫంక్షన్ హాల్ను అద్దెకు బుక్ చేయడానికి వెళు తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. అటుగా వెళుతున్న ప్రయాణికులు 108 అంబులెన్స్ కి సమాచారం అందించడంతో క్షతగాత్రుని చికిత్స నిమిత్తం మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించారు ఈ మేరకు స్థానిక పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# సంస్థాగత నిర్మాణానికి ప్రాధాన్యం... తూప్రాన్‌లో బిజెపి దిశానిర్దేశం





**-పార్టీ సిద్ధాంతాల విస్తరణపై దృష్టి...**
**మహాభియాన్‌లో కార్యకర్తలకు మార్గదర్శక సూచనలు**
**-బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వర్గంటి రామ్మోహన్ గౌడ్**

**తూప్రాన్ ఏప్రిల్ 30,(మహాప్రభ)**
తూప్రాన్ మున్సిపాలిటీలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహాభియాన్ కార్యక్రమం పట్టణ అధ్యక్షులు జానకిరామ్ గౌడ్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వర్గంటి రామ్మోహన్ గౌడ్ పార్టీ సంస్థాగత నిర్మాణం, బూత్ స్థాయి బలోపేతం, కార్యకర్తల పాత్రపై సమగ్రంగా ప్రసంగించారు. పార్టీ విజయానికి పునాది బూత్ స్థాయి కార్యకర్తలేనని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. ప్రతి బూత్‌ను బలపరిస్తేనే పార్టీ మరింత బలోపేతం అవుతుందని పేర్కొంటూ, కార్యకర్తలు క్రమశిక్షణతో, అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు సమర్థవంతంగా చేర్చడం ప్రతి కార్యకర్త బాధ్యత అని తెలిపారు. ఈ సందర్భంగా కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం సాధిస్తున్న అభివృద్ధిని కూడా ప్రస్తావించారు. దేశవ్యాప్తంగా మౌలిక సదుపాయాల విస్తరణ, డిజిటల్ ఇండియా, ఉజ్వల, ఆయుష్మాన్ భారత్, ప్రధాన్ మంత్రి ఆవాస్ యోజన వంటి పథకాల ద్వారా కోట్లాది మంది ప్రజలకు నేరుగా లాభాలు చేకూరుతున్నాయని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల దాకా అభివృద్ధి ఫలాలు చేరేలా కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. అలాగే పార్టీ సిద్ధాంతాలను గ్రామస్థాయి నుంచి ప్రజల్లోకి తీసుకెళ్లడం ద్వారా పార్టీపై విశ్వాసాన్ని పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ బిజెపి కౌన్సిలర్లు, సీనియర్ నాయకులు, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కొబ్బరికాయ నీటి ధరలపై వినియోగదారుల ఆగ్రహం

**- చిన్న బాటిల్‌కు 120 వసూలు చేస్తున్న విక్రేతలు**



**హైదరాబాద్, ఏప్రిల్ 30(మహా ప్రభ)ప్రతినిధి:**
వేసవి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో సహజ శీతలపానీయమైన కొబ్బరి నీటికి డిమాండ్ భారీగా పెరిగింది. అయితే ఈ డిమాండ్ ను ఆసరాగా చేసుకుని కొందరు వీధి వ్యాపారులు అధిక ధరలు వసూలు చేస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. నగరంలోని ఒక ప్రాంతంలో కొబ్బరికాయ కొనుగోలు చేయడానికి వెళ్లిన వినియోగదారుడు ఆశ్చర్యానికి గురయ్యాడు. సాధారణంగా కొబ్బరికాయ ధర ?40 నుంచి 60 మధ్య ఉండగా, అక్కడ విక్రేత ఒక చిన్న ప్లాస్టిక్ బాటిల్‌లో నింపిన కొబ్బరి నీటికి ?120 వసూలు చేసినట్లు సమాచారం. ముఖ్యంగా ఆ బాటిల్ సామర్థ్యం కేవలం 750 మిల్లీ లీటర్లు మాత్రమే ఉండటం వినియోగదారుల అసంతృప్తికి కారణమైంది. స్థానికులు చెబుతున్న ప్రకారం, కొబ్బరి నీటిని నేరుగా కొబ్బరికాయలో ఇవ్వకుండా చిన్న బాటిళ్లలో నింపి అధిక ధరలకు విక్రయించడం ఇటీవల ఎక్కువగా కనిపిస్తోంది. ధరలపై ఎలాంటి స్పష్టమైన బోర్డులు లేకపోవడం, ఒకే ప్రాంతంలో వేర్వేరు ధరలు ఉండటం వల్ల వినియోగదారులు అయోమయంలో పడుతున్నారు.
వినియోగదారులు దీనిని "ధరల మాఫియా"గా అభివర్ణిస్తూ, సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఆహార భద్రత మరియు వినియోగదారుల హక్కుల విభాగం అధికారులు వీధి వ్యాపారాలపై తనిఖీలు నిర్వహించి, సరైన ధరలు అమలు అయ్యేలా చూడాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

**వినియోగదారులకు సూచనలు:**
ముందుగా ధర అడిగి కొనుగోలు చేయాలి
బాటిల్ పరిమాణం పరిశీలించాలి
రసీదు లేదా ధర వివరాలు ఉన్నాయా చూసుకోవాలి
వేసవి కాలంలో ఆరోగ్యకరమైన పానీయం అయిన కొబ్బరి నీరు అందరికీ అందుబాటు ధరల్లో ఉండేలా చర్యలు అవసరమని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

## మెదక్ జిల్లాలో సమర్థవంతంగా 'ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక'

-బాలల సంరక్షణ ఎగ్జిబిషన్‌ను పరిశీలించిన నోడల్ అధికారి



**మెదక్ జిల్లా,-30ఏప్రిల్ (మహాప్రభ ).**
99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మెదక్ ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో బాలల సంరక్షణపై ఏర్పాటుచేసిన ఎగ్జిబిషన్ను సంబంధిత సంక్షేమ అధికారి హేమ భార్గవి తో కలిసి మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి నోడల్ అధికారి వల్లేటి ప్రేమ్ చంద్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలల సంరక్షణ పై జిల్లాలో 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక సంక్షేమవారం సమర్థవంతంగా అమలు చేయడంపై అభినందనీయం అని కొనియాడారు. బాలల సంరక్షణ ఎగ్జిబిషన్ ను పిల్లలకు ప్రతిరోజు సందర్శించే విధంగా చూడాలని పిల్లలకు న్యాయపరమైన హక్కులు, ఆరోగ్యం, విద్య మరియు భద్రతపై అవగాహన కల్పించడంతో పాటు, పిల్లల అభివృద్ధికి సంబంధించి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డి డబ్ల్యు .ఓ హేమ భార్గవి. సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శివంపేట్ లో బాల కార్మిక వ్యవస్థపై అవగాహన



**శివంపేట ఏప్రిల్ 30 (మహాప్రభ)**
శివంపేట్ మండల కేంద్రంలో మండల స్థాయి బాలల పరిరక్షణ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ వెంకట లక్ష్మి మరియు ఎస్సై మధుకర్ రెడ్డి మాట్లాడుతూ.. గ్రామాల్లో బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థను పూర్తిగా నివారించాలని అధికారులను ఆదేశించారు. పిల్లల భద్రత కోసం ప్రతి గ్రామంలో కమిటీలు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు.
చిన్నారులపై ఎలాంటి అన్యాయం జరిగిన వెంటనే సమాచారాన్ని ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## నర్సాపూర్ నియోజకవర్గంలో ఆవుల రాజిరెడ్డి పర్యటన





**నర్సాపూర్ ,ఏప్రిల్ 30(మహాప్రభ):**
నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి ఆవుల రాజిరెడ్డి గారు పలు కార్యక్రమాలలో పాల్గొన్నారు. హత్నూర్ మండలం తుర్కల ఖానాపూర్ గ్రామంలో తుర్కల ఖానాపూర్, సాదుల్ నగర్, ముచర్ల, కోనంపేట్ గ్రామాలకు చెందిన గర్భిణీ స్త్రీలకు మాతృదేవోభవ న్యూట్రిషన్ కిట్లను పంపిణీ చేశారు. అలాగే నియోజకవర్గంలోని లింగాపూర్, వడ్డేపల్లి, రామచంద్రాపూర్, పాంబండ తండా గ్రామాలలో నిర్వహించిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమాలలో పాల్గొని లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఇంకా నియోజకవర్గంలో పలు వివాహాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. శివ్వంపేట మండలం పంబడ తండాలో జరిగిన శ్రీ సంత్ సేవాలాల్ ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పదవ తరగతి ఫలితాలలో జిల్లాస్థాయిలో మంచి మార్కులు సాధించిన టీ. వీక్షణ రెడ్డి..



**మహా ప్రభ దినపత్రిక- ఏప్రిల్ 30 పాల్వంచ**
పదవ తరగతి ఫలితాల్లో కామారెడ్డి జిల్లా పాల్వంచ మండలం ఆర్ఆర్ స్కూల్ విద్యార్థిని టి. వీక్షణ రెడ్డి 577 మార్కులు సాధించి అత్యుత్తమైన ప్రతిభను కనబరిచి జిల్లాస్థాయిలో మంచి మార్కులు సాధించింది. మరియు శ్రీ మేధా 569, పృథ్విజ 566, ఎం.డి. సుఫియాన్ 563, ఎస్ లక్ష్మి నివాస్ రెడ్డి 561, మార్కులు సాధించినందుకు, ప్రతిభను కనబరిచినందుకు విద్యార్థులను ఆర్ఆర్ స్కూల్ ప్రిన్సిపాల్ టీ. నరేందర్ రెడ్డి ఉపాధ్యాయులు తల్లిదండ్రులు అభినందించారు. మండలంలో విద్య ప్రమాణాలు మెరుగుపడతాయని భవిష్యత్తులో మరింత మెరుగైన ఫలితాలు సాధించాలని, అలాగే తమ విద్యా సంస్థలు అనుభవం అంకితభావం కలిగిన బోధన సిబ్బంది ఉండటం వలన ఈ సంచలన విజయాలు సాధించడం సాధ్యమైందని , విద్యార్థులు విజయం సాధించేలా పటిష్టమైన పునాదిని ఏర్పరుస్తుందని వారి ఉజ్వల భవిష్యత్తుకు నిరంతరము కృషి చేస్తామని, ఎస్ఎస్సి లో విజయం సాధించిన విద్యార్థులకు ప్రోత్సహిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులకు బోధన బోధనంతర సిబ్బందికి పాఠశాల తరపున ప్రిన్సిపల్ టీ. నరేందర్ రెడ్డి శుభాభినందనలు తెలిపారు.

## ఎస్ఎస్సిఫలితాల్లో మెదక్ జిల్లా టాపర్లుగా శ్రీ చైతన్య విద్యార్థులు





**తూప్రాన్ ఏప్రిల్ 30,(మహాప్రభ)**
తూప్రాన్ లో 2025-2026 విద్య సంవత్సరానికి గాను పదవ తరగతి పబ్లిక్ పరీక్షలో శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు మొదటి స్థానం లో ఎం. అద్వైత 588/600, రెండవ స్థానంలో వి. రుషిక్ 585/600 మార్కులు సాధించి మెదక్ జిల్లా టాపర్స్ గా నిలిచారు. గత 9 సంవత్సరాలుగా తూప్రాన్ శ్రీ చైతన్య పాఠశాల 100% ఉతిర్ణత సాధిస్తూ మెదక్ జిల్లా టాపర్ గా నిలుస్తూ పదవ తరగతి పబ్లిక్ పరీక్షలో తన సత్తా చాటుతుంది. ఈ సందర్బంగా కొంపల్లి జోన్ ఏజీఎం.జి. వి రమణ ,కొంపల్లి జోన్ అకాడమిక్ కో ఆర్డినేటర్ రవి ,అసిస్టెంట్ అకాడమిక్ కో ఆర్డినేటర్ సోమేశ్, పాఠశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ , అకాడమిక్ డీన్ అశోక్ రెడ్డి,ఐ కాన్ ఇంచార్జ్ రాజేష్ రెడ్డి, సి బ్యాచ్ ఇంచార్జ్ రమేష్ మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులను అభినందిచారు.

## శ్రీకరి జ్యువెలర్స్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

-రిబ్బన్ కట్ చేసి చలివేంద్రం ప్రారంభించిన ఏఎస్ఐ ఆండాలు




**మెదక్ ఏప్రిల్ 30,(మహాప్రభ)**
మెదక్ జిల్లా మండల కేంద్రమైన కౌడిపల్లి లో శ్రీకరి జువెలర్స్ ఓ పాన్ బ్రోకర్స్ ఆధ్వర్యంలో కౌడిపల్లి స్థానిక ఏఎస్ఐ ఆండాలు చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి చలివేంద్రాన్ని ప్రారంభించారు. గురువారం సంత కావడంతో సంతకు వచ్చిన ప్రజలకు చల్లని నీరు మజ్జిగ అందించారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ మాట్లాడుతూ... రోజురోజుకు ఎండల ఉష్ణోగ్రత పెరుగుతున్న నేపథ్యంలో శ్రీకరి జ్యువెలర్స్ యజమాని నాగరాజు చారి, ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేసి ప్రజల దాహాన్ని తీర్చడం గర్వించదగ్గ విషయం అన్నారు. కొన్ని ఏళ్ల క్రితం వేసవికాలం వచ్చిందంటే చాలు ఎందరెందరో దాతలు ముందుకు వచ్చి చలివేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజల దాహం తీర్చడానికి ముందుకొచ్చే వారన్నారు. ప్రస్తుతం హోటల్ కి వెళ్లి గ్లాసేడు నీళ్లు తాగాలన్న 20 రూపాయలు బాటిల్ కొని తాగాలంటున్న యజమానులు ఉన్నారు. త్రాగే నీటితో కూడా వ్యాపారం చేస్తూన్నారు అన్నారు. ఇలాంటి సమయంలో చలివేంద్రం ఏర్పాటు చేసి ప్రజల దాహం తీరుస్తున్నందుకు నాగరాజు చారిని అభినందించారు. ఇలాంటి కార్యక్రమాలు చేసేందుకు కొందరు దాతలు ముందుకు వచ్చి నిర్వహించడం ద్వారా ప్రజలకు మంచి చేసినవారు అవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎమ్మార్వో జహీర్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రాజీవ్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు పోల నవీన్, చంద్రం వెంకట్ గౌడ్, ఓం విశ్వకర్మ టీవీ ఛానల్ ఎండి కొండోజు నరసింహ చారి, గ్రామ పెద్దలు పునరీకం గౌడ్, సత్యనారాయణ గౌడ్, జగన్,మాసన్న గారి హరీష్, గుడ్డంల రాజశేఖర్, శ్రీకాంత్ గౌడ్, తోపాటు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కు ఆహ్వాన పత్రిక అందజేత పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో



**గాంధారి, ఏప్రిల్ 30 (మహా ప్రభ)**
శివ భక్త మార్కండేయ మందిరం ప్రథమ వార్షికోత్సవానికి గాంధారి పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో గురువారం సంఘ సభ్యులు ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు, మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. స్వయంగా ఆయననే త్వరలోనే సిసి రోడ్డు నిర్మాణం పనులు చేపడతానని గుర్తు చేశారు. సంఘ సభ్యులు వర్షం వ్యక్తం చేశారు. సంఘ మండల అధ్యక్షుడు, గుంటుకు అశోక్, గౌరవధ్యక్షులు బండి రాజు, అధ్యక్షులు క్యాతం కృష్ణ, ఉపాధ్యక్షులు సామల రాజు, కోశాధికారులు తాటిపాముల శివ, కార్యదర్శులు, సామల విజయ్, కొమ్ముల సంజువ్, ఎనుగందుల మహేష్, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## పెద్ద మునిగల్ మాజీ ఎంపీటీసీ కుటుంబానికి అర్థిక సహాయం అందజేత

- BRS దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్యా రమేష్



**దేవరకొండ డివిజన్ ఏప్రిల్ 30 ( మహాప్రభ )**
పెద్దమునిగల్ మాజీ ఎంపిటిసి రాసోజు రామాచారి సతీమణి శైలజ ఇటీవల మరణించడం జరిగింది రామాచారి కి బి ఆర్ ఎస్ నాయకులు వడ్త్యా రమేష్ 10,000 రూపాయలు ఆర్థిక సహాయం చేశారు ఈ కార్యక్రమం లో సర్పంచ్ కేతావత్ రవీందర్ నాయక్, ఎలుక రాములు, కుంభం అంకాలు, కేతావత్ జగన్, కుంభం నరేష్, కేతావత్ రాములు, జామల్పూరి విరోజీ , ఉగ్గ రాములు తదితరులు ఉన్నారు

## సఖి సెంటర్లో బాధితులకు అత్యుత్తమ సేవలు.

-మెదక్ జిల్లాలో అంగన్వాడీ కేంద్రాల పనితీరు ఆదర్శం.
-మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి నోడల్ అధికారి వల్లేటి ప్రేమ్ చంద్



**మెదక్ జిల్లా -30ఏప్రిల్ (మహాప్రభ )**
సఖి సెంటర్లో బాధితులకు అత్యుత్తమ సేవలు అందాలని, .మెదక్ జిల్లాలో అంగన్వాడీల పనితీరు ఆదర్శంగా ఉందనీ మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి నోడల్ అధికారి వల్లేటి ప్రేమ్ చంద్ అన్నారు గురువారం నర్సాపూర్ పరిధిలో నిర్వహిస్తున్న సఖి - కేంద్రము. రెడ్డిపల్లి అంగన్వాడి సెంటర్ ను మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి నోడల్ అధికారి వల్లేటి ప్రేమ్ చంద్ తనిఖీ చేశారు. ముందుగా సఖి సెంటర్లో రిజిస్టర్లని తనిఖీ చేస్తూ క్లిష్టమైన కేసులను గురించి అడిగి తెలుసుకున్నారు.అలాగే మహిళలు పని చేసే చోట కలిగే ఇబ్బంధులని గురించి మహిళలపై లైంగిక దాడి చట్టము పై కూడా అవగాహన కార్యక్రమాలను చేపట్టాలన్నారు. అనంతరం అంగన్వాడి సెంటర్ ను పరిశీలించి గర్భిణులు, బాలింతలకు పోషక విలువలున్న ఆహార పదార్థాలపై సంపూర్ణ అవగాహన కల్పించాలని సూచించారు. పోషణ్ అభియాన్ కార్యక్రమంలో తల్లీబిడ్డలకు సంపూర్ణ పోషకాహారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి హేమ భార్గవి, సంబంధిత అంగన్వాడి సిడిపిఓలు , అంగన్వాడీ టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల సంరక్షణ కోసం కోసం క్రెడిల్ పాల్న ఏర్పాటు.

**తూప్రాన్, ఏప్రిల్ 30. (మహాప్రభ)**
ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక--చైల్డ్ సేఫ్టీ వీక్ కార్యక్రమంలో భాగంగా తూప్రాన్ పరిధిలో గ్రామ, మండల, మున్సిపల్ స్థాయిలలో బాలల పరిరక్షణ కమిటీలు ఏర్పాటు చేయడం జరిగిందని ఈ కమిటీల



సభ్యులకు బాలల రక్షణ, హక్కులు, బాధ్యతల పై అవగాహన ఎల్ కల్పించబడింది.ఈ సందర్భంగా పసిపిల్లల రక్షణ కోసం క్రేడిల్ పాల్నా ఏర్పాటు చేయబడింది. ఏకారణం చేతనైనా పిల్లలను పెంచలేని పరిస్థితుల్లో ఉన్నవారు, పిల్లలను సురక్షితంగా క్రేడిల్లో ఉంచాలని సూచించడం జరిగిందని, పిల్లలను నిర్లక్ష్యంగా వదిలేయడం శిక్షార్హమైన నేరమని తెలియచేశారు. అత్యవసర సహాయం కోసం చైల్డ్ హెల్ప్లైన్ 1098 ను సంప్రదించాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసిడీఎస్ సూపర్వైజర్, ఎంపిడీఓ, మున్సిపల్ కమిషనర్, ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ సిబ్బంది తదితర అధికారులు పాల్గొన్నారు.

## జేఎన్టీయూహెచ్లో
# క్రమశిక్షణ లోపాలు

-- పిహెచ్డి స్కాలర్స్ పితాని సందీప్ గౌడ్, చల్లా రామకృష్ణ రెడ్డి
-సస్పెండ్ అయిన విద్యార్థులు యథేచ్ఛగా క్యాంపస్లో సంచారం

**కూకట్పల్లి , ఏప్రిల్ 30(మహ ప్రభ)ప్రతినిధి**
జవహర్లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీ హైదరాబాద్ లో క్రమశిక్షణ అమలులో తీవ్రమైన లోపాలు వెలుగులోకి వస్తున్నాయి. 23-04-2026న విడుదలైన అధికారిక సర్క్యులర్ ప్రకారం, 11-03-2026న వాలీబాల్ కోర్ట్ సమీపంలో జరిగిన గొడవలో పాల్గొన్న ఇద్దరు విద్యార్థులు --- లిబి. రాహుల్ నాయక్ 5వ సంవత్సరం మరియు జి. సాగర్ , 2వ సంవత్సరం సిఎస్ఇ పై 6 నెలల పాటు సస్పెన్షన్ విధిస్తూ కఠిన చర్యలు తీసుకున్నారు. ఈ నిర్ణయం యాదృచ్ఛికంగా తీసుకోబడింది కాదు. 8 మంది సీనియర్ ప్రొఫెసర్లు, 4 సార్లు కమిటీ సమావేశాలు నిర్వహించి, పూర్తి స్థాయి విచారణ చేసి, రాహుల్ మరియు సాగర్ బీటెక్ 1 ఎస్టి ఇయర్ విద్యార్థులను కొట్టారు అని తేల్చి, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు ఈ నిర్ణయం తీసుకున్నారు.అయితే, ఈ కమిటీ నిర్ణయాన్ని పూర్తిగా పట్టించుకోకుండా, సంబంధిత విద్యార్థులు ఇప్పటికీ హాస్టల్స్లోనే ఉండి, క్యాంపస్లో స్వేచ్ఛగా తిరుగుతూ, మునుపటిలాగే గొడవలకు పాల్పడుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇది యూనివర్సిటీ క్రమశిక్షణను దెబ్బతీసే చర్యగా




విద్యార్థులు అభిప్రాయపడుతున్నారు.

**ఈ పరిస్థితి వల్ల:**
అధికారిక సస్పెన్షన్ ఆదేశాల స్పష్టమైన ఉల్లంఘన
హాస్టల్ మరియు క్యాంపస్ నియమావళి నిర్లక్ష్యం
యూనివర్సిటీ ప్రతిష్టకు బంగం
ఇతర విద్యార్థుల్లో భయాందోళన వాతావరణం
విద్యార్థి లోకం అభిప్రాయం ప్రకారం, ఇలాంటి ఆదేశాలను పట్టించుకోని విద్యార్థులపై టీసీ ఇచ్చి యూనివర్సిటీ నుండి పూర్తిగా తొలగించాలని డిమాండ్ చేస్తున్నారు. అదే విధంగా, ఈ ఇద్దరు విద్యార్థులు హాస్టల్స్లోనే కొనసాగుతున్నందున, హాస్టల్ వార్డెన్లు మరియు కేర్ టేకర్లు దీనికి బాధ్యత వహించాల్సి ఉంటుంది. వారిని తక్షణమే హాస్టల్ నుండి బయటకు పంపాలని విద్యార్థులు కోరుతున్నారు. యూనివర్సిటీ భద్రతా వ్యవస్థపై కూడా ప్రశ్నలు లేవనెత్తుతున్నారు. శ్రీ కార్తికేయ సెక్యూరిటీ సర్వీసెస్ ఈ ఇద్దరు విద్యార్థులను క్యాంపస్లోకి అనుమతిస్తున్నారనే ఆరోపణల నేపథ్యంలో, అలాగే ఎస్కెఎస్ఎస్ మీద వస్తున్న వరుస కథనాలకు గాను, వారి పాత్రపై కూడా విచారణ జరిపి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని యూనివర్సిటీ మేనేజ్మెంట్ను కోరుతున్నారు. ఈ నేపథ్యంలో, పిహెచ్డి విద్యార్థులు పితాని సందీప్ గౌడ్, చల్లా రామకృష్ణ రెడ్డి మరియు జయరాం ప్రిన్సిపాల్ నరసింహను కలిసి సంఘటనలు వివరించి రాతపూర్వకంగా ఫిర్యాదు చేస్తూ, ఈ విషయాన్ని అత్యంత ప్రాధాన్యతతో పరిగణించి తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. యూనివర్సిటీ జారీ చేసిన ఆదేశాలు అమలు కాకపోవడం విద్యాసంస్థ ప్రతిష్టను దెబ్బతీసే అంశమని పేర్కొంటూ, క్రమశిక్షణను కాపాడేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని పితాని సందీప్ గౌడ్ ,చల్లా రామకృష్ణ రెడ్డి, జయరాం (బీటెక్) కోరుతున్నారు.

# ఈవ్టీజింగ్పై షీ--టీమ్స్ ఉక్కుపాదం

-ఏప్రిల్ నెలలో 8 ఎఫ్ఐఆర్లు, 8 ఈ--పెట్టి కేసులు.
-56 మందికి కౌన్సెలింగ్.. 40 అవగాహన కార్యక్రమాలు.
-జిల్లా ఎస్పీ. డి. వి. శ్రీనివాస రావు ఐపీఎస్.

**మెదక్ జిల్లా -30ఏప్రిల్ (మహాప్రభ ).**
జిల్లాలో మహిళలు, బాలికల భద్రత కోసం షీ--టీమ్స్ కట్టుదిట్టంగా పనిచేస్తున్నాయని ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు తెలిపారు. ఏప్రిల్ నెలలో ఈవ్టీజింగ్కు పాల్పడిన వారిపై 8 ఎఫ్ఐఆర్లు, 8 ఈ--పెట్టి కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు. మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తూప్రాన్ సబ్డివిజన్లో 16 మంది, మెదక్ సబ్డివిజన్లో 40 మంది.. మొత్తం 56 మందిని రెడ్హ్యాండెడ్గా పట్టుకుని కౌన్సెలింగ్ నిర్వహించినట్లు తెలిపారు. మహిళలను గౌరవించాలని, చట్టవిరుద్ధ చర్యలకు




దూరంగా ఉండాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, బస్స్టాప్లు, రద్దీ ప్రాంతాల్లో షీ--టీమ్స్ ఆధ్వర్యంలో 40 అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. మహిళల భద్రత, సైబర్ నేరాల నివారణ, బాల్యవివాహాల నిరోధంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఎవరైనా మహిళలను వేధించినా, అవహేళనగా మాట్లాడినా, ఉద్దేశపూర్వకంగా వెంబడించినా వెంటనే డయల్--100 లేదా షీ--టీమ్ వాట్సాప్ నంబర్ 8712657963కు ఫిర్యాదు చేయాలని ఎస్పీ సూచించారు. ఫిర్యాదుదారుల వివరాలు గోప్యంగా ఉంచుతామని స్పష్టం చేశారు. 18 ఏళ్లు నిండకముందే బాలికల వివాహాలు జరిగితే వెంటనే 1098 చైల్డ్ హెల్ప్లైన్కు సమాచారం ఇవ్వాలని కోరారు. జిల్లాలో యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ పనిచేస్తోందని, మానవ అక్రమ రవాణా, ఆర్గనైజ్డ్ నేరాలపై సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదు,

-5 వేల రూపాయల జరిమానా.
--సమర్థవంతమైన దర్యాప్తుతో శిక్ష ఖరారు:
-జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్

**మెదక్ జిల్లా -30ఏప్రిల్ (మహాప్రభ ).**
మనోహరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో 2023 నవంబర్ 19న జరిగిన హత్య కేసులో నిందితుడు సూరజ్కు జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి నీలిమ జీవిత ఖైదుతో పాటు రూ.5,000 జరిమానా విధించినట్లు జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ తెలిపారు. గీత ప్యానల్ ప్రొడక్ట్ కంపెనీలో పనిచేస్తున్న సూరజ్, రజిని దేవి అక్కడే నివసిస్తూ జీవనం సాగించేవారు. వీరి మధ్య కొంతకాలంగా వ్యక్తిగత విభేదాలు నెలకొన్నాయి. ఈ క్రమంలో 2023 నవంబర్ 19న ఆవేశానికి లోనైన సూరజ్, రజిని



దేవిని చీరతో గొంతు బిగించి హత్య చేసి పారిపోయాడు. ఈ ఘటనపై కంపెనీ ప్రతినిధి ఫిర్యాదు మేరకు మనోహరాబాద్ ఎస్సై కరుణాకర్ రెడ్డి కేసు నమోదు చేశారు. అప్పటి తూప్రాన్ సీఐ శ్రీధర్ సంఘటనపై సమగ్ర దర్యాప్తు చేపట్టి, అన్ని సాక్ష్యాధారాలను సేకరించి న్యాయస్థానంలో చార్జిషీట్ దాఖలు చేశారు. అనంతరం ప్రస్తుత దర్యాప్తు అధికారి రంగా కృష్ణ కోర్టులో సాక్ష్యాలను సమర్థవంతంగా ప్రవేశపెట్టారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ వెంకటేష్ బలమైన వాదనలు వినిపించడంతో, కోర్టు నిందితుడికి జీవిత ఖైదు విధించినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కేసులో కోర్టు లైజనింగ్ ఆఫీసర్ ఎస్సై విట్టల్, కానిస్టేబుల్ రవీందర్ గౌడ్, సీడీఓ మహిపాల్ రెడ్డి సహకరించినట్లు ఎస్పీ తెలిపారు. నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన పోలీసు అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు. చట్టాన్ని ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

## శివంపేట్ మండలం తాళ్లపల్లి తాండలో
# వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం

**శివంపేట,ఏప్రిల్ 30 (మహాప్రభ):**
శివంపేట్ మండలం తాళ్లపల్లి తాండ గ్రామంలో గురువారం రోజున అధికారులు, స్థానిక నాయకులతో కలిసి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి గారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోకుండా ప్రభుత్వం కల్పిస్తున్న మద్దతు ధరను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ రైతు పక్షపాతిగా ఉంటుందని, అన్నదాతల అభివృద్ధికి కట్టుబడి ఉందని పునరుద్ఘాటించారు. ఈ



కార్యక్రమంలో శివంపేట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుదర్శన్ గౌడ్, మాజీ ఎంపీటీసీ కేశ్యా నాయక్, మాజీ ఎంపీటీసీ మన్నె నర్సింలు, గ్రామ సర్పంచ్ లక్ష్మి గేమ్ సింగ్, ఉప సర్పంచ్ రమేష్, రవీందర్ యాదవ్, నవాబ్ పేట్ అశోక్, శ్రీనివాస్ గౌడ్, దాడిగే నరేష్, ఉషాగొని శంకర్, సురేష్ నాయక్, రాజు నాయక్ తదితర ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు మరియు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బిజినెస్

## ప్రియాంక చోప్రా కంపెనీని కొనేసిన అంబానీ!

### కీలక ప్రకటన విడుదల




భారతదేశపు అతిపెద్ద రిటైల్ సంస్థలలో ఒకటైన రిలయన్స్ రిటైల్ బ్యూటీ, పర్సనల్ కేర్ రంగంలో తన విస్తరణను మరింత వేగవంతం చేస్తూ కీలక ఒప్పందాన్ని ప్రకటించింది. నటి, వ్యాపారవేత్త ప్రియాంక చోప్రా స్థాపించిన గ్లోబల్ హెయిర్‌కేర్ బ్రాండ్ 'అనామలీ'ను పూర్తిగా స్వాధీనం చేసుకున్నట్లు కంపెనీ వెల్లడించింది. ఈ ఒప్పందం ద్వారా బ్రాండ్‌కు సంబంధించిన ట్రేడ్‌మార్క్‌లు, డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లు, ఇతర మేధో సంపత్తి హక్కులు పూర్తిగా రిలయన్స్ రిటైల్ ఆధీనంలోకి వచ్చాయి. అయితే ఒప్పంద విలువను కంపెనీ అధికారికంగా వెల్లడించలేదు. 2021లో ప్రారంభమైన అనామలీ బ్రాండ్ తక్కువ ధరల్లో రసాయన రహిత, వేగన్ హెయిర్‌కేర్ ఉత్పత్తులను అందిస్తూ అంతర్జాతీయ మార్కెట్లలో మంచి గుర్తింపు సంపాదించింది. ఈ బ్రాండ్ ఇప్పుడు రిలయన్స్ బ్యూటీ ప్లాట్‌ఫారమ్ ుఅతీు ద్వారా భారత్‌లో, విదేశాల్లో విస్తరించనుంది. కంపెనీ ప్రకటన ప్రకారం భారతదేశమే ఈ బ్రాండ్‌కు ప్రధాన మార్కెట్‌గా ఉండనుంది. అలాగే ఉత్తర అమెరికా, యూకే, మధ్యప్రాచ్య దేశాల్లో కూడా విస్తరణ ప్రణాళికలు ఉన్నాయి. ఇషా అంబానీ ఈ ఒప్పందాన్ని వ్యూహాత్మకంగా ముఖ్యమైన అడుగుగా అభివర్ణించారు. అనామలీ నాణ్యత, అందుబాటు ధరలు, గ్లోబల్ ఆకర్షణ బ్రాండ్ వృద్ధికి దోహదపడతాయని ఆమె పేర్కొన్నారు. వినియోగదారుల డేటా, మార్కెట్ అంతర్దృష్టులను ఉపయోగించి కొత్త ఉత్పత్తుల అభివృద్ధిపై కూడా దృష్టి పెట్టనున్నట్లు తెలిపారు. ఇక ప్రియాంక చోప్రా ఈ బ్రాండ్‌లో క్రియేటివ్ డైరెక్టర్‌గా కొనసాగనున్నారు. ఉత్పత్తి రూపకల్పన, కొత్త ఆలోచనలు, బ్రాండ్ దిశలో ఆమె కీలక పాత్ర పోషిస్తారని కంపెనీ తెలిపింది. ఈ భాగస్వామ్యం ద్వారా అనామలీ మరింత విస్తృత వినియోగదారుల వర్గానికి చేరుకుంటుందని అంచనా వేస్తున్నారు.

## బంగారం ధరలపై పండుగలాంటి వార్త.. రానున్న రోజుల్లో ధరలు ఢమాల్..! కారణం ఇదే..

గత కొంతకాలంగా బంగారం ధరలు భారీగా తగ్గుతున్నాయి. ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య యుద్ధ పరిస్థితులు సద్దుమణగడం, ముడి చమురు ధరలు పెరగడం, యూఎస్ డాలర్ బలపడుతుండటంతో గోల్డ్ రేట్లు పతనమవుతున్నాయి. దీంతో కొనుగోలుదారులు ఊరట చెందుతున్నారు. జనవరిలో గరిష్ట స్థాయిని తాకిన పసిడి ధరలు ప్రస్తుతం పడిపోతున్నాయి. అయితే రాబోయే రోజుల్లో కూడా బంగారం ధరలు మరింత కుప్పకూలుతాయా? అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. అయితే అమెరికాకు చెందిన ప్రముఖ బ్రోకింగ్ సంస్థ మోర్గాన్ స్టాన్లీ బంగారం ధరలపై కీలక అంచనా వేసింది. రానున్న రోజుల్లో ధరలు మరింత పడిపోతాయని స్పష్టం చేసింది. 2026 ద్వితీయార్థంలో ధరలు 10 శాతం మేర తగ్గుముఖం పడతాయని స్పష్టం చేసింది.

**బంగారం ధరలు తగ్గుతాయా..?**

గతంలో ఔన్సుకు 5,700 డాలర్లుగా అంచనా వేసిన మోర్గాన్ స్టాన్లీ ఇప్పుడు దానిని 5200 డాలర్లకు తగ్గించింది. ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్ వడ్డీ రేట్ల కోతల్లో జాప్యం చేయడం, వాస్తవ రాబడులు



పెరుగుతుండటం, మార్కెట్లలో అమ్మకాల ఒత్తిడి గత ఆరు వారాలుగా నెలకొనడంతో అంచనాలను సవరించింది. అమ్మకాల ఒత్తిడి వల్ల గోల్డ్ రేట్లు 25 శాతం మేర పడిపోయాయి. ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్ వడ్డీ రేట్ల కోతలను ఆలస్యం చేయడం వల్ల వాస్తవ వడ్డీ రేట్లు పెరుగుతున్నాయని మోర్గాన్ స్టాన్లీ వెల్లడించింది. దీని వల్ల బంగారంపై పెట్టుబడులు పెట్టేవారు తమ వ్యూహాన్ని పునరాలోచించుకునేలా ప్రేరేపించిందని తెలిపింది. రాబోయే రోజుల్లో గోల్డ్ కేవలం అనిశ్చితికి వ్యతిరేకంగా ఒక రక్షణగా మాత్రమే కాకుండా ద్రవ్య లభ్యత పరిస్థితులు, బాండ్ దిగుబడులకు ఒక సూచికగా పనిచేస్తుందని స్పష్టం చేసింది.

**సెంటిమెంట్ ప్రభావం**

ఇక గోల్డ్ రేట్లపై సెంటిమెంట్ ప్రభావం కూడా తక్కువగా ఉంటుంది. డేటా ద్వారానే ఇవి ఎక్కువగా రూపుదిద్దుకుంటాయని మోర్గాన్ స్టాన్లీ చెప్పుకొచ్చింది. అటు భారత స్టాక్ మార్కెట్లు వేగవంతమైన పునరుద్ధరణకు సిద్ధంగా ఉన్నాయని తెలిపింది. బలమైన దేశీయ వృద్ధి, ఆదాయాలు పెరుగుతుండటం, తక్కువ వాల్యుయేషన్ల వల్ల మార్కెట్లు వేగంగా పుంజుకుంటాయని స్పష్టం చేసింది. కాగా శుక్రవారం బంగారం రేట్లు స్వల్పంగా పెరిగాయి. ప్రస్తుతం హైదరాబాద్‌లో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,50,660గా ఉండగా.. 22 క్యారెట్ల రేటు రూ.1,38,100 వద్ద కొనసాగుతోంది. ఇక నగరంలో సిల్వర్ రేటు రూ.2.60 లక్షల వద్ద ట్రేడవుతోంది. గతంలో సిల్వర్ రేట్లు రూ.4 లక్షల గరిష్ట స్థాయికి చేరుకోగా.. గత కొంతకాలంగా దిగుతూ వస్తోన్నాయి. ప్రస్తుతం రూ.2.60 లక్షల వద్ద ట్రేడువతున్నాయి. సిల్వర్ ధరలు కూడా పడిపోయే అవకాశముందని నివేదికలు చెబుతున్నాయి.

## మార్కెట్లకు చమురు సెగ.. భారీ నష్టాల్లో దేశీయ సూచీలు..

ముడి చమురు ధరలు మరోసారి భగ్గుమన్నాయి. ఇరాన్ ఓడ రేవులపై అమెరికా దిగ్బంధనం కొనసాగుతుండడంతో చమురు సరఫరాపై తీవ్ర ప్రభావం పడింది. ఒప్పందం కుదిరేవరకు దిగ్బంధనం కొనసాగుతుందని డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించడంతో చమురు ధరలు అమాంతం పెరిగాయి. అంతర్జాతీయంగా బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర ఏకంగా ఆరు శాతం పెరిగి 120 డాలర్లు దాటింది. 2022 తర్వాత బ్రెంట్ క్రూడాయిల్ ధర ఈ స్థాయిలో పెరగడం ఇదే ప్రథమం. మరోవైపు డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మరింతగా క్షీణించింది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 95.20గా ఉంది. రికార్డు కనిష్ఠానికి చేరుకుంది. ఈ ప్రతికూలతల నేపథ్యంలో సెన్సెక్స్, నిఫ్టీ భారీ నష్టాల్లో




కదలాడుతున్నాయి . గత సెషన్ ముగింపు (77,496)తో పోల్చుకుంటే గురువారం ఉదయం 450 పాయింట్లకు పైగా నష్టంతో 77,014 వద్ద మొదలైన సెన్సెక్స్ ఆ తర్వాత మరింత కిందకు పడిపోయింది. ఉదయం 9:45 గంటల సమయంలో సెన్సెక్స్ 816 పాయింట్ల నష్టంతో 76,680 వద్ద కొనసాగుతోంది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే సాగుతోంది. ప్రస్తుతం 256 పాయింట్ల నష్టంతో 23,921 వద్ద కదలాడుతోంది. చాలా రోజుల తర్వాత 24 వేల మార్క్ దిగువకు పడిపోయింది. సెన్సెక్స్, నిఫ్టీలో బజాజ్ ఫైనాన్స్, మోతీలాల్ ఓస్వాల్, బజాజ్ ఫిన్‌సెర్వ్, ఎంఫసిస్, కోల్ ఇండియా మొదలైన షేర్లు లాభాల్లో ఉన్నాయి (ంష్ట్రుతీవ ఋతీఎవ్ అవషం). వారీ ఎనర్జీస్, ఇండియన్ బ్యాంక్, అదానీ ఎనర్జీ, ప్రీమియర్ ఎనర్జీ, హిందుస్థాన్ జింక్ మొదలైన షేర్లు నష్టాల బాటలో సాగుతున్నాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 591 పాయింట్ల నష్టంతో ఉంది. బ్యాంక్ నిఫ్టీ 716 పాయింట్ల నష్టంతో ఉంది.

# స్పోర్ట్స్

## ప్లేఆఫ్ రేసు నుంచి ముంబై అవుట్?

ఐపీఎల్ 2026 చాలా ఇంట్రస్టింగ్‌గా సాగుతోంది. బుధవారం ముంబైలోని వాంఖడే స్టేడియంలో జరిగిన 41వ హైఓల్టేజ్ మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ విజయం సాధించింది. ఆరు వికెట్ల తేడాతో ముంబై ఇండియన్స్‌ను ఓడించింది. సొంత గడ్డపై ముంబై ఇండియన్స్‌కు నిరాశ తప్పలేదు. భారీ స్కోరు సాధించినప్పటికీ మ్యాచ్‌ను గెలవలేకపోయింది. వరుస పరాజయాలతో పాయింట్ల పట్టికలో ముంబై ఇండియన్స్ 9వ స్థానానికి పడిపోయి ప్లేఆఫ్ అవకాశాలను క్లిష్టతరం చేసుకుంది. బుధవారం జరిగిన మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ముంబై ఇండియన్స్ 243 పరుగులు చేసింది. ఆ జట్టులో ర్యాన్ రికెల్టన్ వీరవిహారం చేశాడు. 123 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. ముంబై ఇండియన్స్ తరఫున ఆడిన దిగ్గజాలకు సాధ్యం కాని రికార్డును నమోదు చేశాడు. దీంతో కేవలం ఐదు వికెట్లు మాత్రమే కోల్పోయి 244 పరుగుల లక్ష్యాన్ని ఎస్ఆర్‌హెచ్‌కు ఇచ్చింది. భారీ లక్ష్యాన్ని ఛేదించడంలో హైదరాబాద్ తడబడుతుందని ముంబై భావించింది. కానీ ట్రావిన్స్ హెడ్, అభిషేక్ శర్మ తమ మార్క్ ఆరంభాన్ని అందించారు. ముఖ్యంగా హెడ్ అయితే సిక్సర్స్‌తో ముంబై బౌలర్లను ఊచకోత కోశాడు. వరుస ఓవర్లలో వికెట్లు పడినా హైదరాబాద్ ఏ మాత్రం



వెనక్కి తగ్గలేదు. ఆరంభాన్ని క్యాష్ చేసుకున్న హెన్రిచ్ క్లాసెన్, సలీల్ అరోరా మిగతా పని పూర్తి చేశారు. ఇంకా 8 బంతులు మిగిలి ఉండగానే ఆరు వికెట్ల తేడాతో ముంబైని ఓడించారు. ఈ మ్యాచ్ హైదరాబాద్‌ను పాయింట్ల పట్టికలో మెరుగు పరిస్తే, ముంబైను 9వ స్థానంలో పడేసింది. ముంబై ఓటమికి ప్రధానంగా బౌలింగ్ వైఫల్యం, కెప్టెన్ హార్దిక్ పాండ్యా తీసుకున్న కొన్ని నిర్ణయాలు, క్యాచ్‌లు పట్టకపోవడం. కీలక సమయంలో ఒక డీఆర్ఎస్ విషయంలో పాండ్యా చేసిన పొరపాటు ముంబైకి విజయాన్ని దూరం చేసింది. దీంతో హెడ్ దూకుడుగా ఆడి స్కోర్‌బోర్డు పరుగులు పెట్టించాడు. అతని క్యాచ్‌లను కూడా మూడుసార్లు జారవిడిచారు. ముంబైకి ప్లే ఆఫ్ ఆశలు లేనట్టేనా అంటే చెప్పలేదు. ఇప్పటి వరకు 8 మ్యాచ్‌లు ఆడిన ముంబై కేవలం రెండు మాత్రమే గెలిచింది. ఆ జట్టుకు కేవలం నాలుగు పాయింట్లు మాత్రమే ఉన్నాయి. టోర్నీలో ప్లేఆఫ్‌కు వెళ్లాలంటే మిగితా ఆరు మ్యాచ్‌లలో కచ్చితంగా అన్నీ గెలవాలి. 12 ఇప్పుడు నాలుగు మొత్తం 16 పాయింట్లో ప్లేఆఫ్ బెర్తు ఖరారు చేసుకోవచ్చు. ఒకవేళ ఆరింటిలో ఐదు మ్యాచ్‌లు గెలిస్తే ఆ జట్టు ఖాతాలో 14 పాయింట్లు ఉంటాయి. అప్పుడు ఇతర జట్ల ఫలితాలు, నెట్ రన్ రేట్‌పై ఆధారపడాలి. మరో రెండు మ్యాచ్‌లలో ఓడిపోతే ఈ ఏడాదికి గుడ్‌బై చెప్పేసి వచ్చే సీజన్ కోసం ప్లాన్స్ వేసుకోవాల్సి ఉంటుంది. ముంబై ఇండియన్స్ ప్లేఆఫ్ ఆశలను సజీవంగా ఉండాలి అంటే మే రెండున చెన్నై సూపర్ కింగ్స్‌తో మ్యాచ్‌లో తప్పక గెలవాలి. ఆ మ్యాచ్ చెన్నైలో జరగనుంది. నాల్గో తేదీన సొంత గడ్డపై లక్నోతో మ్యాచ్ ఉంటుంది. 10న ఆర్సీబీతో తలపడనుంది. 14వ తేదీన పంజాబ్ కింగ్స్‌తో హిమాచల్ ప్రదేశ్‌లో ఢీ కొట్టనుంది. 20న కేకేఆర్‌తో, 24న రాజస్థాన్ రాయల్స్‌తో పోటీ పడనుంది. ఐదు సార్లు ఛాంపియన్ జట్టు పాయింట్ల పట్టికలో అడుగున ఉండటాన్ని అభిమానులు జీర్ణించుకోలేకపోతున్నారు. హార్దిక పాండ్యా సారథ్యంలో జట్టులో సమన్వయం లోపించిందని విమర్శలు వస్తున్నాయి. ముంబై ప్లే ఆఫ్‌కు చేరాలంటే కేవలం తమ ప్రదర్శనపై కాకుండా ఇతర జట్ల గెలుపోటములను కూడా గమనించాల్సి ఉంటుంది.

## బుమ్రా కూడా మనిషే.. మరమనిషి కాదు

### ముంబై ఇండియన్స్ బౌలింగ్ కోచ్ కీరన్ పోలార్డ్

పేలవ ఫామ్‌తో సతమతమవుతున్న ముంబై ఇండియన్స్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రాకు ఆ జట్టు మేనేజ్‌మెంట్ అండగా నిలిచింది. బుమ్రా కూడా మనిషేనని, ఫామ్ కోల్పోవడం సహజమేనని ముంబై ఇండియన్స్ బౌలింగ్ కోచ్ కీరన్ పోలార్డ్ అన్నాడు. అతనికి ముంబై ఇండియన్స్ అండగా ఉంటుందని స్పష్టం చేశాడు.ఐపీఎల్ 2026 సీజన్‌లో భాగంగా సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో బుధవారం జరిగిన మ్యాచ్‌లో బుమ్రా దారుణంగా విఫలమయ్యాడు. 4 ఓవర్లు బౌలింగ్ చేసి ఒక్క వికెట్ తీయకుండా 54 పరుగులు సమర్పించుకున్నాడు. ఇప్పటి వరకు 8 మ్యాచ్‌లు ఆడిన బుమ్రా రెండు వికెట్లు మాత్రమే తీసాడు. బుమ్రా ఐపీఎల్ కెరీర్‌లోనే ఈ సీజన్ అతనికి వరస్ట్‌గా మారిపోయింది. దాంతో అతనిపై సర్వత్రా




విమర్శలు వ్యక్తమవుతున్నాయి. సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో మ్యాచ్ అనంతరం మీడియా సమావేశంలో పాల్గొన్న కీరన్ పొలార్డ్.. బుమ్రా వైఫల్యం గురించి మాట్లాడాడు. 'ఏ ఆటగాడైనా సరైన ప్రదర్శన చేయలేకపోతే.. వెంటనే ప్రతి చిన్న విషయాన్ని నిశితంగా పరిశీలిస్తుంటాం. సదరు ఆటగాడు ఎందుకు ఆడలేకపోతున్నాడనే దానిపై చర్చలు పెడుతుంటాం. ఇలాంటి వాటి నుంచి జస్‌ప్రీత్





బుమ్రా మినహాయింపేమీ కాదు. గత కొన్నేళ్లుగా అతను ఎలాంటి ప్రదర్శన కనబర్చాడో మనం చూశాం. బుమ్రా కూడా మనిషే కదా.. అతను కూడా తప్పులు చేస్తాడు. కాలం కలిసి రానప్పుడు గతంలో చేసిన మంచిని గుర్తు చేసుకోవాలి. బుమ్రా తన స్థాయికి తగ్గట్లు రాణించ లేకపోయాడు. అయినా.. ఇప్పటికీ అతను వరల్డ్ నంబర్‌వన్ బౌలర్. అలానే మా ముంబై ఇండియన్స్‌కు కీలక బౌలర్.

## ఐపీఎల్‌లో దుమ్మురేపుతున్న సన్‌రైజర్స్..



ఐపీఎల్ 2026 సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు తన అద్భుత ప్రదర్శనతో దూసుకెళ్తూ.. ప్రత్యర్థి జట్లకు చుక్కలు చూపిస్తుంది. వరుసగా 5 విజయాలతో అదరగొట్టింది ఎస్ఆర్‌హెచ్ టీమ్. కేవలం మ్యాచ్‌ల్లో విజయాలతోనే కాకుండా.. వ్యక్తిగత అవార్డుల పరంగా కూడా సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు ఆధిపత్యం చాటుతోంది. ప్రస్తుతం ఆరెంజ్ క్యాప్, పర్పుల్ క్యాప్ రేసుల్లో టాప్‌లో సన్‌రైజర్స్ నిలిచింది. బ్యాటింగ్ విభాగంలో స్టార్ ఓపెనర్ అభిషేక్ శర్మ అద్భుత ఫామ్‌లో కొనసాగుతున్నాడు. ఇప్పటివరకు 9 మ్యాచ్‌ల్లో ఏకంగా 209.35 స్ట్రైక్ రేట్ తో 425 పరుగులు చేసి ఆరెంజ్ క్యాప్ రేసులో ఫస్ట్ ప్లేస్‌లో నిలిచాడు. ఇందులో ఒక సెంచరీ, మూడు హాఫ్ సెంచరీలు ఉన్నాయి. తన సూపర్ బ్యాటింగ్‌తో జట్టుకు మంచి ఆరంభాలు అందిస్తున్నాడు. ఇక అభిషేక్ శర్మకు తోడుగా కాటేరమ్మ కొడుకు హెన్రిచ్ క్లాసెన్ కూడా సూపర్ ఫామ్‌తో అదరగొడుతున్నాడు. క్లాసెన్ కూడా 414 పరుగులతో రెండో స్థానంలో కొనసాగుతూ ఉన్నాడు. సన్‌రైజర్స్ హైదరాబాద్ ఇన్నింగ్స్‌లో మిడిల్ ఓవర్లలో జట్టుకు స్థిరత్వాన్ని అందిస్తూ భారీ స్కోర్లను అందిస్తున్నాడు. మరోవైపు బౌలింగ్ విభాగంలో ఇషాన్ మలింగా కళ్లు చెదిరే ప్రదర్శనతో పర్పుల్ క్యాప్ రేస్‌లో మొదటి స్థానానికి దూసుకొచ్చాడు. 9 మ్యాచ్‌ల్లో 15 వికెట్లు తీసి టాప్‌లో నిలిచాడు. అతని బౌలింగ్ సన్‌రైజర్స్ హైదరాబాద్ విజయాల్లో కీలక పాత్ర పోషిస్తోంది. డెత్ ఓవర్లలో మలింగ వేసే యార్కర్లు, వేరియేషన్స్ ప్రత్యర్థి బ్యాటర్లను కట్టడి చేస్తున్నాయి. అలాగే బౌలింగ్‌లో ఇషాన్ మలింగా తర్వాత భువనేశ్వర్ కుమార్, జోఫ్రా ఆర్చర్‌లు కూడా వికెట్ల వేటలో దూసుకొస్తున్నారు.

# దృశ్యం-3 టీజర్ విడుదల




మలయాళ సూపర్ స్టార్ మోహన్‌లాల్ అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న క్రైమ్ థ్రిల్లర్ సిరీస్ 'దృశ్యం 3' టీజర్ ఎట్టకేలకు విడుదలైంది. బుధవారం సాయంత్రం విడుదలైన ఈ టీజర్ సోషల్ మీడియాను ఊపేస్తోంది. ఈ వీడియోలో గత రెండు భాగాలకు సంబంధించిన కీలక ఘట్టాలను గుర్తు చేస్తూనే, మూడో భాగంపై భారీ అంచనాలను పెంచేశారు దర్శకుడు జీతూ జోసెఫ్. గతంలో తన కుటుంబాన్ని రక్షించుకోవడానికి అత్యంత ధైర్యంగా, ప్రశాంతంగా ఎత్తుగడలు వేసిన జార్జ్ కుట్టీ, ఈసారి మాత్రం తీవ్రమైన భయంలో కనిపిస్తుండటం అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది. 'ఇప్పుడు నాకు భయంగా ఉంది సార్.. నన్ను ఇంకెవరో గమనిస్తున్నారని అనిపిస్తోంది' అంటూ మోహన్‌లాల్ చెప్పే డైలాగ్ ఈసారి కథలో ఏదో పెద్ద ప్రమాదం పొంచి ఉందని సూచిస్తోంది. ఈ టీజర్‌లో మీనా, అన్సిబా, ఎస్తేర్ అనిల్ తో పాటు ఆశా శరత్ వంటి పాత పాత్రలన్నీ కనిపించి సందడి చేశాయి. ఆశీర్వాద్ సినిమాస్ బ్యానర్‌పై ఆంటోనీ పెరుంబవూర్ నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని మోహన్‌లాల్ పుట్టినరోజైన మే 21న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయాలని చిత్రబృందం ఇప్పటికే ప్రకటించింది. ఈ మూడవ భాగంతోనే సెన్సేషనల్ సిరీస్‌కు ముగింపు పలకనున్నట్లు తెలుస్తోంది. ఇక మలయాళ టీజర్ రావడంతో తెలుగులో విక్టరీ వెంకటేష్ నటించే రీమేక్ ఎప్పుడుంటుందా అని టాలీవుడ్ ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ప్రస్తుతానికి తెలుగు రీమేక్‌పై ఎలాంటి అధికారిక ప్రకటన రానప్పటికీ, మలయాళ వెర్షన్ విడుదలైన తర్వాత అక్కడ వచ్చే స్పందనను బట్టి రీమేక్ పనులు ప్రారంభమయ్యే అవకాశం ఉంది.



## తేజస్వి గౌడ ఏమందిరా బాబు..!

# ఓటీటీలోకి బైకర్ విడుదల




టాలీవుడ్ యంగ్ హీరో శర్వానంద్ నటించిన లేటెస్ట్ స్పోర్ట్స్ డ్రామా 'బైకర్' ఓటీటీలోకి రాబోతుంది. భారతదేశంలోనే మొట్టమొదటి మోటోక్రాస్ రేసింగ్ నేపథ్యంతో తెరకెక్కిన ఈ చిత్రం, థియేటర్లలో విడుదలైన నెల రోజుల్లోనే డిజిటల్ ప్రేక్షకులను పలకరించబోతోంది. ఈ సినిమా డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్ భారీ ధరకు దక్కించుకుంది. దీంతో ఈ చిత్రం మే 1 నుంచి నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ కాబోతున్నట్లు చిత్రబృందం తెలిపింది. కేవలం తెలుగులోనే కాకుండా తమిళం, కన్నడ, మలయాళ భాషల్లో కూడా ఇది అందుబాటులోకి రానుంది. ఇక హిందీలో ఈ సినిమాను 'శర్వా' అనే టైటిల్‌తో విడుదల చేస్తున్నారు. అభిలాష్ రెడ్డి దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రంలో శర్వానంద్ సరసన మాళవిక నాయర్ కథానాయికగా నటించగా, సీనియర్ నటుడు రాజశేఖర్ కీలక పాత్రలో కనిపించారు. ఒక ప్రొఫెషనల్ బైక్ రేసర్ తన కెరీర్‌లో ఎదుర్కొనే సవాళ్లు, తండ్రి ఆశయాల కోసం అతను చేసే పోరాటాన్ని ఈ సినిమాలో అద్భుతంగా చూపించారు. థియేటర్లలో మిశ్రమ స్పందన లభించినప్పటికీ, రేసింగ్ సీక్వెన్స్ మరియు టెక్నికల్ వాల్యూస్ పరంగా సినిమాకు మంచి ప్రశంసలు దక్కాయి.



# ప్రేమలోపడ్డ పూజా హెగ్డే..

### -ఆ హీరోతో బుట్టబొమ్మ రిలేషన్‌షిప్..? త్వరలోనే


టాలీవుడ్ బుట్టబొమ్మ పూజా హెగ్డే ప్రస్తుతం సినిమాల స్పీడ్ తగ్గించింది. ఒకప్పుడు వరుస సినిమాలతో దూసుకుపోయిన ఈ అమ్మడి ఆతర్వాత బ్యాక్ టు బ్యాక్ ఫ్లాప్స్ అందుకుంది. దాంతో ఈ ముద్దుగుమ్మకు ఆఫర్స్ కరువయ్యాయి. ఒక లైలా కోసం సినిమాతో టాలీవుడ్ కు పరిచయం అయ్యింది ఈ అందాల ముద్దుగుమ్మ. తొలి సినిమాతోనే తన అందంతో కట్టిపడేసింది పూజ హెగ్డే.. తక్కువ సమయంలోనే డమ్ సొంతం చేసుకుంది ఈ ముద్దుగుమ్మ. అలాగే స్టార్ హీరోలందరితో సినిమాలు చేసి మెప్పించింది. కెరీర్ మొదట్లో ఫ్లాపులే అందకున్నప్పటికీ అందం, అభినయంతో మెస్మరైజ్ చేసింది. దీంతో ఈ బ్యూటీకి ఆఫర్స్ క్యూ కట్టాయి. దువ్వాడ జగన్నాథం, అరవింద సమేత, మహర్షి, గద్దలకొండ గణేష్, అలా వైకుంఠపురంలో వంటి చిత్రాలతో వరుసగా హిట్లు అందుకుంది. అయితే వరుస హిట్లే కాదు.. ఆ తర్వాత వచ్చిన ఫ్లాపులు అమ్మాడి కెరీర్ ను అయోమయంలో పడేశాయి. రాధేశ్యామ్, ఆచార్య, బీస్ట్ చిత్రాలు డిజాస్టర్స్ కావడంతో పూజా సైలెంట్ అయ్యింది.తెలుగు, తమిళ్, హిందీల్లో సినిమాలు చేసినా కూడా హిట్స్ అందుకోలేకపోయింది.. దాంతో స్పెషల్ సాంగ్ వైపు అడుగులేసింది. స్పెషల్ సాంగ్స్ తో రచ్చ చేసిన ఈ అమ్మడు ఆఫర్స్ మాత్రం అందించుకోలేకపోయింది. ఇక పూజా హెగ్డే చివరిగా నటించిన జన నాయగన్ విడుదలకు సిద్ధంగా ఉంది. ఇదిలా ఉంటే పూజా హెగ్డే ప్రేమలో పడిందని వార్తలు వినిపిస్తున్నాయి. గతంలోనూ పూజా ప్రేమలో పడిందని వార్తలు వచ్చాయి. సల్మాన్ ఖాన్ తో ప్రేమలో పడిందని గతంలో వార్తలు వచ్చాయి.ఇక ఇప్పుడు ఈ అమ్మడు ప్రేమలో పడిందని టాక్ వినిపిస్తుంది. పూజ హెగ్డే , రోహన్ మెహ్రా ప్రేమలో ఉన్నారని బీ టౌన్ లో టాక్ వినిపిస్తుంది. గతంలో ఈ ఇద్దరూ కలిసి పలుసార్లు మీడియా కంట్లో పడ్డారు. ఈ ఇద్దరూ షికారులకు వెళ్లడం, రెస్టారెంట్లకు వెళ్లడం వంటివి చేస్తున్నారు. అలాగే ఈ ఇద్దరూ రిలేషన్ షిప్ లో చాలా సీరియస్ గా ఉన్నారని కూడా టాక్ వినిపిస్తుంది. ఈ ఇద్దరూ కలిసి ఒక్క సినిమాలోనూ నటించలేదు.. కానీ ఓ కామన్ ఫ్రెండ్ ద్వారా ఈ ఇద్దరికీ పరిచయం ఏర్పడిందని తెలుస్తుంది. త్వరలోనే పూజాహెగ్డే తన రిలేషన్ షిప్ ను బయటపెడుతుందా అని ఆమె అభిమానులు ఈగర్ గా ఎదురుచూస్తున్నారు.

# ప్రళయ్ మూవీ పనుల్లో రణ్‌వీర్ బిజీ



'ధురంధర్ 2' విజయంతో ఫుల్ జోష్‌లో ఉన్నారు నటుడు రణ్‌వీర్ సింగ్. ఈ సినిమా హిట్ తర్వాత గతంలో అంగీకరించిన కొన్ని సినిమాల నుంచి ఆయన వైదొలుగుతున్నారంటూ వార్తలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఈ నేపథ్యంలో 'ప్రళయ్' టీమ్ స్పందించింది. ఆయన ఈ సినిమా నుంచి వైదొలగలేదని స్పష్టం చేసింది.రణ్‌వీర్ సింగ్ హీరోగా జై మెహతా తెరకెక్కిస్తున్న చిత్రమిది. వీరిద్దరి మధ్య విభేదాలు వచ్చినట్లు కూడా ఇటీవల ప్రచారం జరిగింది. ఈ నేపథ్యంలో టీమ్ స్పందిస్తూ.. 'రణ్‌వీర్, జై ఇద్దరూ 'ప్రళయ్' సినిమా పనుల్లో బిజీగా ఉన్నారు. నిరంతరం చర్చలు జరుపుతూ స్క్రిప్ట్‌ను లాక్ చేశారు. ప్రస్తుతం ప్రీ-ప్రొడక్షన్ పనులు జోరుగా సాగుతున్నాయి. భారతీయ సినిమాలో ఇప్పటివరకు చూడని ఓ భారీ అద్భుతాన్ని తెరపై ఆవిష్కరించేందుకు చిత్రబృందం సిద్ధమవుతోంది. ఆగస్టులో 'ప్రళయ్' షూటింగ్ ప్రారంభమవుతుంది' అని వెల్లడించింది. దీనికోసం హిందీ చిత్రాలలో మునుపెన్నడూ చూడనివిధంగా ఓ ప్రపంచాన్ని నిర్మించనున్నామని చిత్రబృందం తెలిపింది. ఇక 'ప్రళయ్' విషయానికి వస్తే.. ప్రముఖ బాలీవుడ్ నిర్మాత హన్సల్ మెహతా కుమారుడు జై మెహతా ఈ చిత్రంతో వెండితెరకు దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. గతంలో ఆయన 'స్కామ్ 1992', 'లూటేరే' వంటి వెబ్‌సిరీస్‌లకు అసిస్టెంట్ డైరెక్టర్‌గా పని చేశారు. ఇక, రణ్‌వీర్ 'డాన్ 3' నుంచి వైదొలిగినట్లు కూడా ఇటీవల వార్తలు వచ్చిన విషయం తెలిసిందే.

# భోగిలో...కందుల సులోచనగా అనుపమ




టాలీవుడ్ నటుడు శర్వానంద్ కథానాయకుడిగా దర్శకుడు సంపత్ నంది తెరకెక్కిస్తున్న పీరియడ్ యాక్షన్ డ్రామా 'భోగి' . ప్రస్తుతం ఈ చిత్రం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుడగా తాజాగా ఈ సినిమా నుంచి కథానాయిక అనుపమ పరమేశ్వరన్ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను చిత్రబృందం విడుదల చేసింది. ఈ సినిమాలో అనుపమ కందుల సులోచనా రాణి అనే గ్రామీణ యువతిగా కనిపించబోతుంది. చేతిలో క్యారేజీ, మోదుగ ఆకులు పట్టుకుని ఉన్న పోస్టర్ ప్రస్తుతం ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. 1960ల నాటి తెలంగాణ-మహారాష్ట్ర సరిహద్దు నేపథ్యంలో ఈ సినిమా సాగబోతున్నట్లు సమాచారం. సంపత్ నంది దర్శకత్వంలో వస్తున్న ఈ హై-వోల్టేజ్ డ్రామాలో శర్వానంద్ ఊరమాస్ అవతారంలో కనిపిస్తుండగా, అనుపమ పరమేశ్వరన్ మరియు డింపుల్ హయాతీ ఫీమేల్ లీడ్స్ గా నటిస్తున్నారు. శ్రీ సత్యసాయి ఆర్ట్స్ బ్యానర్‌పై కె.కె. రాధామోహన్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి భీమ్స్ సిసిరోలియో సంగీతాన్ని అందిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా చిత్రీకరణ శరవేగంగా జరుగుతోంది. ఈ చిత్రాన్ని ఆగస్టు 28, 2026 న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయడానికి చిత్ర యూనిట్ సన్నాహాలు చేస్తోంది.

Edited,Printed,Published & Owned by Mr.Nakka Raju, RNI No : TGTEL/26/A0738, Printed at NEWS 24HRS MEDIA SERVICES,Suryapet,- 508213 Telangana.
Published at 1-113 Prabhat Nagar,Chaitanyapuri,Rangareddy,Telangana - 500060.Telangana State. EDITOR : Mr.NAKKA RAJU, Cell 9160600610 | netibharath.daily@gmail.com